www.vishalabharati.com
epaper:vishalabharati.com
సోమవారం, హైదరాబాద్
18 సెప్టెంబర్ 2023
సంపుటి:1
సంచిక:346

# విశాల భారతి

తెలుగు దినపత్రిక






www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
18 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:346

# విశాల భారతి

తెలుగు దినపత్రిక







# 'ఆరు' నూరైనా అధికారం మాదే..

- విజయభేరి సభలో నినదించిన సోనియా గాంధీ
- 6 గ్యారెంటీ పథకాలతో ఎన్నికల శంఖారావం
- వంద రోజుల్లో అమలు చేస్తామని రాహుల్ ప్రకటన
- మహిళలే టార్గెట్‌గా కాంగ్రెస్ పథకాలు
- పల్లె నుంచి పట్నం బాట పట్టిన కాంగ్రెస్ శ్రేణులు
- అంచనాలకు మించి హాజరయ్యారని నేతల హర్షం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో ప్రతినిధి:**

తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రణాళికతో ముందుకు వెళ్తుంది. తుక్కుగూడలో నిర్వహిస్తున్న విజయభేరీ సభకు తెలంగాణ కాంగ్రెస్ భారీగా జన సమీకరణ చేసింది. తెలంగాణలో కాంగ్రెస్ చరిత్ర సృష్టించడానికి సిద్ధంగా ఉందని ఇప్పటికే ప్రకటించింది. నిజమైన బంగారు తెలంగాణ కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రకటించింది.. వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తమకు ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను కోరింది. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో కాంగ్రెస్ నిర్వహించిన విజయభేరి సభలో పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కీలక హామీలు ప్రకటించారు. తెలంగాణలో త్వరలో రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్తున్న కాంగ్రెస్.. ఆరు గ్యారంటీ పథకాలతో పాటు కీలక హామీలను ఈ సభా వేదికగా ప్రకటించారు. అయితే.. ఇందులో ప్రధానంగా.. మహిళా ఓటర్లే మెయిన్ టార్గెట్‌గా ప్రత్యేక హామీలు ప్రకటించారు సోనియా గాంధీ. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టటం ఖాయమని సోనియా గాంధీ ధీమా వ్యక్తం చేశారు. అయితే.. అధికారంలోకి వచ్చాక.. ఈ ఆరు గ్యారంటీ పథకాలను రాష్ట్ర ప్రజల అభివృద్ధే లక్ష్యంగా అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని.. అప్పుడే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమన్నారు. ఇదే తన కోరిక అని సోనియా గాంధీ ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ స్థానంలో నిలబెడతామని సోనియా గాంధీ తెలిపారు. ప్రజల అభివృద్ధి కోసమే తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ ప్రజలను అభివృద్ధి చేయడం కూడా.. రాష్ట్రం ఇచ్చిన వాళ్లుగా తమ మీద బాధ్యత ఉందని తెలిపారు. కాంగ్రెస్‌కు అండగా నిలబడాలని తెలంగాణ ప్రజలను కోరారు.

..మిగతా | 3 | లో



## కేంద్రంలో తృతీయ కూటమికి చాన్స్

- కేసీఆరే నాయకత్వం వహించాలి
- అసదుద్దీన్ ఒవైసీ కామెంట్స్

**విశాలభారతి, హైదరాబాద్:** ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తుంటే కేంద్రంలో తృతీయ ఫ్రంట్‌కే బలమైన అవకాశాలున్నాయని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ తెలిపారు. ఆదివారం ఆయన ఒక ఇంగ్లిష్ ఛానల్‌తో మాట్లాడుతూ పైవిధంగా స్పందించారు. ఈ తృతీయ ఫ్రంట్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వం వహించాలని ఈ సందర్భంగా ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో అధికార, ప్రతిపక్ష కూటముల్లో ప్రాంతీయంగా పట్టున్న చాలా పార్టీలు భాగస్వాములుగా లేవని ఈ సందర్భంగా ఓవైసీ గుర్తుచేశారు. ఆ జాబితాలో మాయావతి, కేసీఆర్ కూడా ఉన్నట్టు

..మిగతా | 3 | లో



## యావద్దేశానికి ఆదర్శం తెలంగాణ

- జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకల్లో సీఎం కేసీఆర్
- ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి తీరని అన్యాయాలు
- స్వరాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యావద్దేశానికి ఆదర్శం

**హైదరాబాద్,విశాలభారతి:**

యావద్దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని, తెలంగాణ సామర్థ్యం ఏంటో దేశం మొత్తం గుర్తించిందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు తెలిపారు. తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17కి ఒక ప్రత్యేకత ఉందన్న ఆయన రాష్ట్రం సాకారం అయ్యాక అన్ని రంగాల్లోనూ పురోగతి సాధించామని వివరించారు. జాతీయ సమైక్యతా దినోత్సవ వేడుకల్లో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. పబ్లిక్ గార్డెన్ లో జాతీయ జెండాను సీఎం ఆవిష్కరించారు. అంతకుముందు వేడుకల్లో పాల్గొనేందుకు పబ్లిక్ గార్డెన్స్ వచ్చిన సీఎంకు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.

**మనోభీష్టానికి విరుద్ధంగా విలీనం**

హైదరాబాద్ సంస్థానం కూడా 1948 సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో అంతర్భాగమయింది. 1956లో జరిగిన రాష్ట్రాల పునర్విభజనలో భాగంగా తెలంగాణ ప్రాంత ప్రజల మనోభీష్టానికి విరుద్ధంగా

..మిగతా | 3 | లో

## ఆసియా కప్ విజేతగా భారత్

- సిరాజ్ ధాటికి కుప్పకూలిన శ్రీలంక బ్యాటర్లు
- 10 వికెట్ల తేడాతో టీమిండియా ఘన విజయం
- 50 పరుగులకే శ్రీలంక ఆలౌట్

**విశాలభారతి, స్పోర్ట్స్ డెస్క్:** వరుణుడి అడ్డంకి లేదు.. శ్రీలంక బ్యాటర్ల మెరుపులు లేవు.. టీవీల ముందు సర్దుకొని కూర్చునేలోపే శ్రీలంక బ్యాటర్లు మొత్తం పెవీలియన్ చేరిపోయారు. హైదరాబాదీ బౌలర్ మహ్మద్ సిరాజ్ ధాటికి శ్రీలంక జట్టు కకావికలమై పోయింది. బుమ్రా మొదలు పెట్టగా

..మిగతా | 2 | లో






## హైదరాబాద్ కు విముక్తి

- తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో కేంద్రమంత్రి అమిత్ షా
- ఆపరేషన్ పోలో పేరుతో పటేల్.. నిజాం మెడలు వంచారని వ్యాఖ్య
- తెలంగాణ చరిత్రను 75 ఏళ్ల పాటు వక్రీకరించారని వెల్లడి

**హైదరాబాద్,విశాలభారతి:**

సర్దార్ వల్లభాయ్ పటేల్ లేకపోతే హైదరాబాద్ కు విముక్తి జరిగేది కాదని కేంద్రమంత్రి అమిత్ షా అన్నారు. పరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకుముందు అమరవీరుల స్తూపం వద్ద అమిత్ షా నివాళులర్పించారు. ఆపరేషన్ పోలో పేరుతో పటేల్.. నిజాం మెడలు వంచారన్నారు. రక్తం చిందకుండా నిజాం రజాకారులు లొంగిపోయేలా చేశారన్నారు. పటేల్ లేకపోతే తెలంగాణకు అంత త్వరగా విముక్తి లభించేది కాదని అమిత్ షా వ్యాఖ్యానించారు.

**దేశప్రజలందరికీ తెలియాలి**

హైదరాబాద్ కు ఇవాళ విముక్తి లభించిన రోజని తెలిపారు. ఎంతోమంది పోరాడితే నిజాం పాలన అంతం అయిందన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవంపై దేశప్రజలందరికీ తెలియాలని అమిత్ షా అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ సంస్థానం భారత సమాఖ్యలో విలీనమైన సెప్టెంబర్ 17ను.. తెలంగాణ విమోచనం పేరిట కేంద్ర ప్రభుత్వం వేడుకల్ని నిర్వహిస్తోందని గుర్తుచేశారు.

**వారికి ప్రజలే బుద్ధి చెప్తరు**

తెలంగాణ చరిత్రను 75 ఏళ్ల పాటు వక్రీకరించారు. మోదీ ప్రధాని అయ్యాక ఆ పొరపాటును సరిచేశారు. చంద్రయాన్ 3 సక్సెస్ కావడంతో భారత్ అగ్రదేశంగా ఎదిగిందని అమిత్ షా తెలిపారు. 9 ఏళ్ల మోదీ పాలనలో దేశం ఎంతో ప్రగతి సాధించిందని, మోదీ కృషి వల్లే ఇదంతా

..మిగతా | 3 | లో



# పటేల్ వల్లే హైదరాబాద్ కు విముక్తి

**మొదటిపేజీ తరువాయి**

సాధ్యమైందని వివరించారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కొందరు రాజకీయం చేస్తున్నారన్న అమిత్ షా.. వారికి ప్రజలే బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటాన్ని కూడా కాంగ్రెస్ వక్రీకరించదని అమిత్ షా ఆరోపించారు. ఈ వేడుకల్లో అమిత్ షాతోపాటు కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# యావద్దేశానికి ఆదర్శం తెలంగాణ

**మొదటిపేజీ తరువాయి**

తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను కలిపి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేశారని, దాని దుష్పరిణామాలు మనందరికీ తెలిసినవేనని సీఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి, ప్రజానీకానికీ జరిగిన అన్యాయాలను, అక్రమాలను, సమైక్య పాలకుల ఆధిపత్యాన్ని ఎదిరించి... తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ బావుటా ఎగురవేశామని కేసీఆర్ గుర్తు చేసారు.

**సంక్షేమ పథకాలతో తగ్గిన పేదరికం**

స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే గురుతర బాధ్యతను చేపట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో యావద్దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. కొత్త రాష్ట్రం తెలంగాణ అనుసరిస్తున్న విధానం సమగ్రమైనదని పేర్కొన్నారు. సమ్మిళిత, సమీకృత అభివృద్ధి నమూనా ఆదర్శవంతమైనదని యావద్దేశం ప్రశంసిస్తున్నదని సీఎం వివరించారు. ప్రభుత్వ పథకాల ఫలితంగానే 201518 నాటికి తెలంగాణలో 13.18 శాతంగా ఉన్న పేదరికంజ.. 201921 నాటికి 5.88 శాతానికి దిగివచ్చిందన్నారు. దేశంలోని ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ పథకాలను అనుసరిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో సాగుతున్న సుపరిపాలనను తమ రాష్ట్రాల్లో సైతం సాగాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని సీఎం కేసీఆర్ వివరించారు.

# కేంద్రంలో తృతీయ కూటమికి చాన్స్

**మొదటిపేజీ తరువాయి**

తెలిపారు. ఈ నేపథ్యంలో కేసీఆర్ ఈ విషయంలో చొరవ తీసుకుంటారని ఆశిస్తున్నానని ఓవైసీ చెప్పారు.

దళితులు, ఓబీసీలకు రిజర్వేషన్లు పెంచాలని చెబుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ.. ముస్లింల గురించి ఎందుకు మాట్లాడటం లేదని ఓవైసీ ప్రశ్నించారు. మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. ఈ విషయాన్ని పార్లమెంటులో తాను లేవనెత్తానని గుర్తుచేశారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో మైనారిటీలకు కాంగ్రెస్ ఏం చేసిందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ముస్లింలు అత్యంత సురక్షితంగా ఉన్నారని అసదుద్దీన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇక్కడ ఆర్థిక వ్యవస్థ కూడా బలంగా ఉందని చెప్పారు. ఓ పక్క కశ్మీర్ లో ఎన్ కౌంటర్లు జరుగుతున్న సమయంలో ప్రపంచకప్ లో భారత్ క్రికెట్ జట్టు పాక్ తో తలపడటంపై కేంద్రంలోని బీజేపీని ఆయన తప్పుపట్టారు. మనం ఓ సైనికుడిని, కల్నల్‌ను, మేజర్‌ను కోల్పోయామని గుర్తుచేశారు. ఈ సమయంలో బీజేపీ ప్రతిపక్షంలో ఉంటే భిన్నంగా స్పందించేదని ఆయన చెప్పారు.

# పైరవీలకు తావు లేకుండా గృహలక్ష్మి

- **లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన మంత్రి హరీశ్ రావు**



**సిద్ధిపేట,విశాలభారతి:**

పైరవీలకు తావు లేకుండా గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లాకేంద్రంలోని కొండ మల్లయ్య గార్డెన్స్‌లో గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.3లక్షల ఇంటి మహాలక్ష్మి పేరుమీద మహిళలకు అందిస్తే ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుందన్నారు.

అందరికీ ఒకేసారి ఇవ్వడం ఇబ్బందన్న ఆయన ముందువెనుకా అందరికీ ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో లంచాలు ఇచ్చిన ఇల్లు దక్కలేదని గుర్తుచేశారు. మన ప్రభుత్వంలో ఏ మధ్యవర్తులు, పైరవీలు లేకుండా నేరుగా ఖాతాల్లోనే డబ్బులు జమచేయనున్నట్లు పేర్కొన్నారు. రెండు నెలల వరకు చూసి పని స్టార్ట్ చెయ్యని వారికి బదులు మరొకరిని ఎంపిక చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రాజెక్టులకు అడ్డంపడడం.. కేసులు పెట్టించి పనులు ఆపే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు పోతుంటే.. ప్రతిపక్షాలు కాంగ్రెస్, బీజేపీ తిట్లు తిటడ్డంలో పోటీపడుతున్నారన్నారని విమర్శించారు.

# ఆసియా కప్ విజేతగా భారత్

**మొదటిపేజీ తరువాయి**

సిరాజ్ పడొట్టగా.. హార్థిక్ పాండ్యా ముగించేశాడు. కీలకమైన వన్డే వరల్డ్ కప్‌కు ముందు భారత జట్టు అద్భుమైన ఆటతీరుతో ఆకట్టుకున్నది. కొలంబో వేదికగా జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో శ్రీలంకపై 10 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని సాధించింది. దీంతో 8వ సారి భారత జట్టు ఖాతాలో ఆసియా కప్ చేరింది. టాస్ గెలిచిన శ్రీలంక జట్టు బ్యాటింగ్ ఎంచుకున్నది. తొలి ఓవర్‌లోనే ఓపెనర్ కుశాల్ పెరీరాను బుమ్రా అవుట్ చేశాడు. ఇక ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో మహ్మద్ సిరాజ్ చెలరేగిపోయాడు. ఓపెనర్ పాథుమ్ నిస్సాంక (2), సమరవిక్రమ (0), అసలంక (0), ధనంజయ డిసిల్వ (4)లను ఒకే ఓవర్‌లో పెవీలియన్ చేర్చాడు. ఆ తర్వాత శ్రీలంక జట్టు ఏ దశలోనూ కోలుకోలేదు. సిరాజ్ బౌలింగ్‌లోనే షనక (0), కుసాల్ మెండిస్ (17) వికెట్లు పారేసుకున్నారు. ఇక చివర్లో ప్రమోద్ మదుషాన్ (1), మెథీసా పతిరానా (0)లను హార్థిక్ పాండ్యా అవుట్ చేయడంతో శ్రీలంక 15.2 ఓవర్లలో 50 పరుగులకు ఆలౌట్ అయ్యింది.

శ్రీలంక బ్యాటర్లలో కుషాల్ మెండిస్ 17, హేమంత 13 తప్ప ఎవరూ డబుల్ డిజిట్ స్కోర్ చేయలేదు. ఏకంగా ఐదుగురు బ్యాటర్లు డకౌట్‌గా వెనుదిరిగారు. మహ్మద్ సిరాజ్ 6, హార్థిక్ పాండ్యా 3, బుమ్రా ఒక వికెట్ తీశారు. ఇక 51 పరుగుల సులభమైన లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (27 నాటౌట్), ఇషాన్ కిషన్ (23 నాటౌట్) కేవలం 6.1 ఓవర్లలో మ్యాచ్ ముగించారు.

**మ్యాచ్ రికార్డులు..**

శ్రీలంక జట్టుకు ఇండియాపై వన్డేల్లో ఇదే అత్యల్ప స్కోర్ కావడం గమనార్హం. మొత్తంగా వన్డేల్లో శ్రీలంకకు ఇది రెండో అతి తక్కువ స్కోర్. భారత జట్టుకు మిగిలి ఉన్న బంతుల పరంగా ఇదే అతి పెద్ద విజయం. టీమ్ ఇండియా 263 బంతులు మిగిలి ఉండగానే మ్యాచ్ గెలిచింది. ఒక టోర్నమెంట్ ఫైనల్‌లో భారత జట్టు 10 వికెట్ల తేడాతో గెలవడం ఇది రెండో సారి. అంతకు ముందు 1998లో షార్జాలో జింబాబ్వాపై గెలిచింది. ఇక ఒక వన్డే మ్యాచ్‌లో అతి తక్కువ బంతుల్లో మ్యాచ్ ముగియడంలో ఈ రోజు మ్యాచ్ మూడోస్థానంలో ఉంది. రెండు ఇన్నింగ్స్‌లు కలిపి కేవలం 129 బంతుల్లో మ్యాచ్ ముగిసిపోయింది.

మహ్మద్ సిరాజ్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్.. కుల్దీప్ యాదవ్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది



# 'ఆరు' నూరైనా అధికారం మాదే..

## 100 సీట్లతో అధికారంలోకి వస్తాం

**– టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



కాంగ్రెస్ విజయభేరీ భారీ బహిరంగ సభలో టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో 100 సీట్లతో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. -తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ కు నాలుగు కోట్ల ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. - తెలంగాణ లో నియంత పాలనకు ముగింపు పలకాలని సోనియాగాంధీ తెలంగాణకు వచ్చారన్నారు. '-సెప్టెంబర్ 17 తెలంగాణ ఆత్మగౌరవ దినం.. కాంగ్రెస్‌ఎన్నికల శంఖారావంతో భవిష్యత్ తెలంగాణ కు భరోసా ఇచ్చే దినం'గా మారిందన్నారు. -తెలంగాణ లో పరిపాలన చేతకాని దద్దమ్మలు ఉన్నారని కోమటిరెడ్డి ఫైర్‌అయ్యారు. గ్రూప్ పరీక్షలు నిర్వహించలేని స్థితిలో ఉండి తెలంగాణ ను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సమాజం -సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, -ఇక్కడికి వచ్చిన ప్రతి కార్యకర్త 100 ఓట్లు వేయిస్తామని శపథం తీసుకోవాలని వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. డిసెంబర్ 9 న సోనియమ్మ బర్త్‌డేకు తెలంగాణ లో కాంగ్రెస్‌ప్రభుత్వం తెచ్చి బహుమతి ఇద్దామని కాంగ్రెస్‌శ్రేణులకు కోమటిరెడ్డి పిలుపునిచ్చారు.

**మొదటిపేజీ తరువాయి**

**మంత్రివర్గం ప్రమాణం చేసినరోజు నుంచే 6 గ్యారంటీలు అమలు : రాహుల్‌గాంధీ**

ధరణి పోర్టల్ పేరిట పేదల భూములను తెలంగాణ ప్రభుత్వం లాక్కుందని ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. రైతుబంధు పేరిట భూస్వాములకు భారీగా ప్రభుత్వ సొమ్ము ఇస్తున్నారని పేర్కొన్నారు. 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉంటే భర్తీ చేయటం లేదని ఆరోపించారు. తెలంగాణ కోసం పోరాడిన వారికి 250 గజాల ఇంటి స్థలం ఇస్తామన్నారు. మోదీ సర్కార్ గ్యాస్ సిలిండర్‌ను రూ.వెయ్యి చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. కళాశాల విద్య పూర్తి చేసిన విద్యార్థులకు రూ.5 లక్షలు ఇస్తామన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు కోచింగ్ ఫీజు చెల్లిస్తామన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం రూ.10 లక్షల ఆరోగ్య బీమా ఇస్తామన్నారు. చేయూత కింద పింఛన్ నెలకు రూ.4000 చెల్లిస్తామన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే మాట నిలబెట్టుకుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీలు నెరవేరుస్తుందన్నారు. మంత్రివర్గం ప్రమాణం చేసినరోజు నుంచే 6 గ్యారంటీలు అమలు చేస్తామన్నారు రాహుల్.

తెలంగాణ సర్కారు అవినీతిలో కూరుకుపోయిందని రాహుల్ గాంధీ విమర్శించారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని.. అది ఖాయమని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పార్టీలు ఎన్ని రకాలుగా అడ్డుకోవాలని చూసినా.. తమను అధికారంలోకి రాకుండా ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ మూడు పార్టీలు.. రోజులు లెక్కపెట్టుకోవాల్సిందేనంటూ గట్టిగానే తన గళాన్ని వినిపించారు. నరేంద్ర మోదీ కనుసైగ చేయగానే బీజేపీ, ఎంఐఎం పార్టీలు పార్లమెంటులో అన్ని బిల్లులకు మద్దతు ఇస్తున్నాయని రాహుల్ చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం పైకి విడివిడిగా కనిపిస్తున్నా.. వాళ్లు ముగ్గురూ ఒక్కటేనన్నారు. కేవలం ఒక్క కుటుంబం కోసమే సోనియా గాంధీ.. తెలంగాణ ఇవ్వలేదన్నారు రాహుల్. రైతులు, మహిళలు, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం తెలంగాణ ఇచ్చారన్నారు. తెలంగాణ ఏర్పడిన ప్రతిఫలం అంతా కేసీఆర్ కుటుంబమే అనుభవిస్తోందని మండిపడ్డారు. వంద రోజుల్లో బీఆర్ఎస్ సర్కారును గద్దె దించడం ఖాయమన్నారు. తొమ్మిదేళ్ల బీఆఠ్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదని దుయ్యబట్టారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా ఇస్తామని రాహుల్ గాంధీ ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

## తెలంగాణ ప్రజలకు సెప్టెంబర్ 17 తొమ్మిదేండ్ల పాలనలో రైతులు నిరుద్యోగులకు తీరని అన్యాయం: రేవంత్‌రెడ్డి



గత తొమ్మిది ఏళ్లుగా కేసీఆర్ పాలనలో రైతులు విద్యార్థులు నిరుద్యోగులు అడుక్కుతినే పరిస్థితి వచ్చిందని తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. విజయ భేరి సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలు తీర్చేందుకే మరోసారి సోనియాగాంధీ ఈ గడ్డపై అడుగు పెట్టిందని అన్నారు. 2004లో కరీంనగర్ సాగుబా సాక్షిగా సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు హామీ ఇచ్చిందని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న మహానేత సోనియాగాంధీ అని కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ దేవతకు తెలంగాణ ప్రజలు లేచి నిలబడి ఘనంగా స్వాగతం పలికినందుకు రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఫామ్ హౌస్ లో ఉన్న కేసీఆర్ గుండెలదిరేలా తుక్కుగూడ విజయభేరి మోగిందని సభ సక్సెస్ కావడం సంతోషంగా ఉందన్నారు. మొదట సికింద్రాబాద్ పర్యటనలో సభ పెట్టాలని అనుకుంటే బీజేపీ కుట్ర చేసి సభకు అనుమతి ఇవ్వలేదని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా తుక్కుగూడ సభ సక్సెస్ అయిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.



విజయ భేరి సభలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సోషల్ మీడియా వారియర్స్ తో కలిసి హాజరైన పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఝూన్సీ రెడ్డి మరియు సోషల్ మీడియా బృందం.


## దారులన్నీ విజయభేరి కే..

పల్లె నుంచి పట్నం దాకా.. దారులన్నీ అటువైపే.. కారులన్నీ ఆ వైపే.. రోడ్లు నిండిపోయాయి.. ఎటు చూసినా ఒకటే జనం.. జై సోనియమ్మా, జై కాంగ్రెస్‌అంటూ నినాదాలతో హోరెత్తించారు. విజయభేరికి వేదికైన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ వైపు వెళ్లే దారులన్నీ ట్రాఫిక్‌తో కిక్కిరిసిపోశాయి. రాష్ట్ర నలుమూలల నుంచి భారీగా ప్రజలు తరలివచ్చారు. నాయకుల అంచనాలకు మించి జనం చేరుకున్నారు. 10 లక్షల మంది అంచనా వేశామని, అంచనాలకు మించి హాజరయ్యారని నేతలు హర్షం వ్యక్తం చేశారు. దీంతో ప్రతినిధుల సభతో పాటు ప్రాంగణాలన్నీ కిటకిటలాడాయి. హైదరాబాద్ జాతీయ రహదారులు వాహనాల రద్దీతో గంటల కొద్ది ట్రాఫిక్‌జామ్ అయ్యింది.



## చరిత్రాత్మకమైన రోజు: మల్లికార్జున ఖర్గే

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 13 నెలల తర్వాత తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందని మల్లికార్జున ఖర్గే అన్నారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రకటిస్తోందని తెలిపారు. రైతులకు రైతుభరోసా కింద ఎకరాకు రూ.15000 వేలు ఇస్తామన్నారు. పట్టా భూమి రైతులతో పాటు కౌలు రైతులకు రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పారు. రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు చెల్లిస్తామని ప్రకటించారు. వరి పంటకు క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ ఇస్తామన్నారు ఖర్గే. పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం తెచ్చింది కాంగ్రెస్ అన్నారు. ఆహార భద్రత చట్టం చేసి ప్రజల ఆకలి తీర్చింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. సోనియాగాంధీ ఓట్ల కోసం తెలంగాణ ఇవ్వలేదని.. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని తెలిపారు.



## బీఆర్ఎస్ ఓటమి పక్కా: ఉత్తమ్


బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని తెలంగాణ ఓటర్లు నిర్ణయించుకున్నారని నల్లగొండ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సీడబ్ల్యూసీ సమావేశాల సందర్భంగా మాట్లాడిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రంలోనూ ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడి రాహుల్ గాంధీ ప్రధాని బాధ్యతలు చేపడతారని తెలిపారు.











## పలివెలలో ఐలమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమి పూజ

**చండూర్, విశాల భారతి:** మునుగోడు మండలం పలివెల గ్రామంలో రజక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ అనంతరం చాకలి ఐలమ్మ గారి విగ్రహ నిర్మాణానికి తన వంతుగా రూ.25,000/ ఆర్థిక సహాయం ప్రకటించారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహ దాత వట్టికోటి శేఖర్, పలివెల సర్పంచ్ గజ్జల బాలరాజు , పలివెల ఎంపీటీసీ చెరుకు కృష్ణయ్య , వైస్ ఎంపీపీ అనంత స్వామి గౌడ్, ఎలక్ట్రికల్ డీఈఈ శంకరయ్య , కల్వకుంట్ల సర్పంచ్ పగిళ్ల బిక్షమయ్య గారు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు బూడిద లింగయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పాలకూరి కిరణ్ గౌడ్, రజక సంఘం నాయకులు ఆనగంటి కృష్ణ, డోలు దెబ్బ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాల్గ యాదయ్య, రజక సంఘం మండల అధ్యక్షులు బాతరాజు సత్తయ్య, రజక సంఘం నాయకులు బంగారు రవి, ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయభేరికి కదం తొక్కిన పాలకుర్తి 'హస్తం' దండు

- ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లిన లీడర్లు, క్యాడర్
- నియోజకవర్గం జనం అంతా తుక్కుగూడకే దారులు

**పాలకుర్తి, విశాల భారతి:** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ మహానేత సోనియా గాంధీకి పాలకుర్తి 'హస్తం' దండు ఘన స్వాగతం పలికింది. నియోజకవర్గంలోని గూడెం, పల్లె, పట్నం తేడా లేకుండా పీసీసీ మెంబర్, కాంగ్రెస్పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో విజయభేరి సభకు తరలివెళ్లింది. అధికార బీజేపీ, బీఆర్ఎస్ లకు వణుకుపుట్టేలా ప్రజావ్యతిరేక విధానాలకు నినాదాలు చేస్తూ గళమెత్తింది. పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, తొర్రూరు, రాయిపర్తి , పెద్ద వంగర తదితర అన్ని మండలాల్లోని గ్రామ, గ్రామాన కాంగ్రెస్శ్రేణులు తుక్కుగూడ బాట పట్టారు. గ్రామం, వార్డు, మండల కేంద్రాల్లో ర్యాలీలు జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. లారీలు, కార్లలో దాదాపు 50 వేల మంది వరకు విజయభేరి సభకు చేరుకున్నారు. కాంగ్రెస్ జెండాలను చేతబూని నియంత కేసీఆర్ పాలనను గద్దె దింపి.. కాంగ్రెస్జెండా ఎగరేస్తామని నినదించారు. దీంతో పాలకుర్తి గ్రామాలన్నీ హస్తం జెండాలతో రెపరెపలాడాయి. అమ్మాపురం, జీ కే తండా తదితర తండాల కాంగ్రెస్నాయకులు, కార్యకర్తలు విజయభేరి సభ వద్ద ఝాన్సీ రెడ్డిని కలిశారు.


తొర్రూరు


కొడకండ్ల


పాలకుర్తి


హరిపిరాల




## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**పాలకుర్తి, విశాల భారతి:** నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి సాధించిన రోజు అలాంటి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించని ఈ నియంత ప్రభుత్వం పై మన పోరాటం చేయాలని జనగాం జిల్లా బిజెపి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి పాలకుర్తి మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి నిరంజన్ రెడ్డి పట్టణ అధ్యక్షులు దుంపల సంపత్ బీసీ మోర్చా అధ్యక్షుడు పెనుగొండ సోమేశ్వర్ భాగాల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని గౌరవిద్దాం ఓటు విలువను కాపాడుకుందాం

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనే సంబరాలు మొదలవు తున్నాయి.ప్రజలు ఓటు హక్కును సరిగ్గా వినియోగించుకోవాలి.ఓటు సామాన్యుడు చేతిలో ఆయుధం,ఓటు నవ సమాజ నిర్మాణానికి నాంది.. రాజ్యాంగంలోని ఓటు హక్కు 324 ఆర్టికల్ ప్రకారం ఏర్పాటయింది.. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలో జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అప్పటినుంచి 1950 జనవరి 25న ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. కులం,ఆస్తి అంతస్తులు చూసి కాకుండా నాయకుడి యొక్క సామర్థ్యాన్ని,చూసి ఓటెయ్యండి.మార్పు కోసం విలువల కోసం ప్రజల కోసం నిలబడ్డ నాయకుడికే ఓటు వేసి గెలిపిద్దాము.ప్రజా స్వామ్యంలో ఓటుకు నోటు అనేది దేశ అభివృద్ధికి ప్రమాదకరమైంది. ఆనాడు బ్రిటన్ చివరి ప్రధానమైన లార్డ్ మౌంట్ బాటెన్ ముందుకు ఒక ప్రతిపాదన వచ్చింది. దేశంలోని ప్రజలకు ఓటు హక్కు కల్పించాలని, దేశంలోని మహనీయులు, మహాత్ములు ముఖ్య నాయకులు ఐదు ఎకరాల భూమి ఉన్నవారికి ఓటు కల్పించాలని అలాగే పట్టాభద్రులకు మాత్రమే ఓటుహక్కు కల్పించాలని నిర్ణయిస్తారు.కానీ దానికి అంబేద్కర్ ఒప్పుకోలేదు. ప్రజాస్వామ్యంలోవయోజనులైన అందరికీ ఓటు వేసే హక్కు కల్పించాలని పోరాడారు. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం మనకు కల్పించిన ఒక వరం మీ జీవితాలలో ఏదైనా ఒక మార్పు జరగాలి అనుకుంటే మీరు ఎన్నుకునే నాయకుడి పైనే ఆధారపడి ఉంటుంది. కాబట్టి ఓటు అనేది సరైన నాయకుడిని ఎన్నుకొని వేయాలి.ఓటుకు నోటు పేరిట ఐదు సంవత్సరాల భవిష్యత్తును కొనుగోలు చేస్తున్నారు. ప్రజలు గ్రహించి తాత్కాలిక ఆనందాలకు పోకుండా సరైన నాయకున్ని ఎన్నుకొని దేశ అభివృద్ధిలో తోడ్పడాలి.ఎన్నిసార్లు దోపిడీ దౌర్జన్యాల నడుమ బతుకుతావు.ఇకనైనా మేలుకోండి.మీ ఓటు హక్కును వినియోగించుకొని దేశ అభివృద్ధిలో భాగ స్వామ్యం అవ్వండి.నేను నా దేశం ఈ రెండిటిలో నా దేశమే ముఖ్యమైంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజాస్వామ్యంలో పౌరులదే ముఖ్య పాత్ర 25 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్న ఓటర్ల శాతమే అధికం,దేశ భవిష్యత్తు యువకుల చేతిలో ఉంది.యువత తీసుకునే నిర్ణయం పైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.తరతరాలుగా భారతదేశ అభివృద్ధి చెందుతున్న దేశం అని చెప్పుకుంటున్నాము. రాబోయే తరాలైన భారతదేశం అభివృద్ధి చెందిన దేశం అని తలెత్తుకుని గర్వంగా చెప్పుకునేలా జీవిద్దాము. సరైన నాయకుడిని ఎన్నుకొని చక్కటి ప్రజా స్వామ్యాన్ని ఏర్పరచుకోవాలి.బ్రిటిష్ పాలకుల నుంచి స్వాతంత్రాన్ని మనకు అందించడం కోసం ఎంతోమంది రక్తం చిందించారు.స్వేచ్ఛ కోసం, సమన్యాయ పాలన కోసం, ఎంతోమంది ప్రాణాలు వదిలారు.ఎన్నో అవ మానాలను ఎదుర్కొని బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ఓటు హక్కును కల్పించారు.దాన్ని వృధా చేయకండి. ప్రతి వ్యక్తి ఓటు హక్కులో పాల్గొనాలి. ఉచిత పథకాలకు మనకొద్దు భావితరాల భవిష్యత్తు మనకు ముద్దు ప్రభుత్వ ఉద్యోగం కావాలంటే ఉన్నతమైన చదువులు చదివి ఉండాలి.కానీ రాజకీయం చేయాలంటే ఎలాంటి చదువు అవసరం లేదు.దీనికి స్వస్తి పలికి ఎమ్మెల్యే ,ఎంపీ,ముఖ్యమంత్రి,నాయకులుగా నిలుచునే ప్రతి వ్యక్తికి విద్య అర్హత తప్పనిసరి చేయాలి. మారు తున్న సమాజంకు అను గుణంగా చట్టంలో మార్పులను చేసుకోవాలి. ఇవన్నీ జరగాలంటే మీరు సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలి. ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిది. గ్రామ,మండల,జిల్లా, రాష్ట్ర,స్థాయిలో ప్రజలకు ఓటు హక్కు విలువ తెలియజేస్తూ,ఓటు హక్కు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే ప్రజలలో ఓటు హక్కు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి.బిర్యానీ, బీరు,సారా ప్యాకెట్లకు,ఓటు హక్కును అమ్ముకోవద్దు.రూ. 2వేలు ఐదు సంవత్సరాలకు తీసుకున్నట్లయితే ఒక రోజుకు ఒక రూపాయితో సమానం అంటే మీరే ఆలోచించాలి.ప్రజాస్వామ్యం మనకు కల్పించిన ఒక గొప్ప వరాన్ని సద్వినియోగం చేసుకుందాము.దేశ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది.నా ఓటు నీ నోటుకు బానిస కాదు అని మనవి చేసుకుంటూ..





ఎన్.శ్రీకాంత్
`బీఏ, బీపీఈడీ, కేయూ

## వినాయక మండపాలకు అనుమతి పొందాలి


గరిడేపల్లి ఎస్సై వెంకట్ రెడ్డి

**గరిడేపల్లి, విశాల భారతి:** వినాయక మండపాలు ఏర్పాటు చేయు వారు పోలీస్ శాఖ, మున్సిపాలిటీ లేక గ్రామపంచాయతీ,ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్,ఫైర్ డిపార్ట్మెంట్ నుండి అనుమతి పొందాలని ఎస్సై వెంకట్ రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపాలను సాధ్యమైనంత వరకు రోడ్లపై కాకుండా కాలనీలోని ఖాళీ స్థలాలలో ఏర్పాటు చేసుకొనుట మంచిదని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా నీటిలో కరుగు మట్టి విగ్రహాల ఏర్పాటు చేయుటకు ఉత్సవ కమిటీ వాళ్లు,మండపాలు ఏర్పాటు చేయువారు చర్యలు తీసుకోవాలి అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల గాలి,భూగర్భ జలాలు,నదీ జలాలు సర్వస్వం కాలుష్యం బారిన పడుతుందని,మనం భవిష్యత్ తరాలు క్షమించరాని తప్పు చేస్తున్న విషయం గమనించాలన్నారు. ప్రజలకు ,ఇతర మతస్థులకు,ఇతర కులాలకు,ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.వినాయక మండపాల లో శబ్ద కాలుష్య క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ నియమ నిబంధనలు 2000 అనుసరించి పగలు 55 రాత్రి 45 డెసిబుల్స్ మించకుండా ఉండే విధముగా మైకులు ఏర్పాటు చేయాలని,మైకులను పూజా కార్యక్రమాలు,భక్తి గీతాలు,భక్తి ప్రవచనాలకు మాత్రమే ఉపయోగించాలి.మైకులను ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల(పోలీస్ శాఖ అనుమతి మేరకు) వరకు మాత్రమే ఉపయోగించాలి అన్నారు. మండపాల వద్ద మరియు నిమజ్జనం చేయు రోజు ఊరేగింపులోను క్రాకర్స్ ఉపయోగించవద్దని,వినాయక మండపాలలో దీపారాధన,ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ వల్ల గాని ఏర్పడు అగ్ని ప్రమాదాల నివారణకు తగినంత ఇసుక,నీరు అందుబాటులో ఉంచుకోవాలని, నిమజ్జనం కూడా సూర్యాస్తమయం లోపు చేసినచో కొన్ని ప్రమాదాలను నివారించవచ్చునని అన్నారు. మండపాలకు మద్యం లేక మత్తు పదార్థాలు సేకరించి వచ్చిన వారిని ఎట్టి పరిస్థితులలో అనుమతించవద్దు అలాగే నిమజ్జనం ఊరేగింపులో అసభ్య నాట్యాలు. డిజె సౌండ్లు,గులాముల బదులు మడ్డి ఆయిల్,కోడిగుడ్లు రాసుకోనుట కూడా ఎట్టి పరిస్థితుల్లో చేయరాదు అన్నారు. విగ్రహ ప్రతిష్ట చేసిన క్షణం నుండి నిమజ్జనం పూర్తి అయ్యేంత వరకు ప్రతి ఒక్కరు మతసామరస్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇతర మతాలకు,కులాలకు,మతస్థులకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు చేయుటగాని,ప్లేకార్డులు ప్రదర్శించుట,నినాదాలు ఇవ్వటం గాని జరగకుండా మండల,గ్రామ కమిటీలోని ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.



## ఉత్తమ పంచాయతీ అవార్డు అందుకున్న 'గణపవరం'

**మునగాల, విశాల భారతి:** కేంద్ర ప్రభుత్వం అందించే స్వచ్ సర్వేక్షణ గ్రామీణ్ 2023 అవార్డులో భాగంగా సూర్యాపేట జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా గణపవరం గ్రామం ఎన్నిక కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి చేతుల మీదుగా గణపవరం గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరారెడ్డి లు అవార్డులు అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడంతో మాకు ఇంకా బాధ్యతలు పెరిగాయని, రాబోయే రోజులలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి శక్తీ వంచన లేకుండా కృషి చేస్తామని వారు అన్నారు. గ్రామానికి అవార్డు రావడానికి కృషి చేసిన గ్రామ పంచాయతీ పాలక వర్గానికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్, పీడీ కిరణ్ కుమార్, డీపీవో యాదయ్య, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపీవో భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

**పాలకుర్తి ,విశాల భారతి:** పర్యావరణాన్ని కాపాడుకోవడం కొరకు అందరూ మట్టి విగ్రహాలు ఉపయోగించాలని అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ పాలకుర్తి మండల పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సుమారు 500 విగ్రహాలను పంపిణి చేశారు. ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు బీజ్జల నవీన్ గుప్తా మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఐదు వేల విగ్రహాలు నిన్న జిల్లా కలెక్టర్ చే ప్రారంభించారని తెలిపారు.
ప్రత్యేక అతిధిగా ఎంపిపి నల్లా నాగిరెడ్డి పన్నీరు సారంగపాణి జిల్లా నాయకులు గందే వేణు జిల్లా కోశాధికారి రాపాక విజయ్ మండల అధ్యక్షులు బీజ్జల సోమన్న పట్టణ అధ్యక్షులు చెన్నూరి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిలు మారం రవి కుమార్ రాపాక ఉదయ్ మండల యూత్ అధ్యక్షులు రాపాక వెంకటేష్, జిల్లా పిఆర్ఓ చారగొండ్ల శివ జిల్లా పొలిటికల్ కమిటీ చైర్మన్ గజ్జి సంతోష్ కుమార్ లతో పాటు జిల్లా నాయకులు చారగొండ్ల ప్రసాద్ అల్లాడి వెంకన్న తమ్మి రాంబాబు రాపాక రమేష్ ఆరూరి రవి తదితరులు భక్తులకు పంపిణీ చేశారు.

## ఘనంగా విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవం

**పాలకుర్తి, విశాల భారతి:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఓంకారశ్వర స్వామి దేవాలయంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఈరోజు విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పూజ కార్యక్రమము యజ్ఞ మహోత్సవం నిర్వహించారు. బ్రహ్మంగారికి అభిషేకం పూజ కార్యక్రమం ఆలయ అర్చకులు ఘంగు రఘు శర్మ ఆధ్వర్యంలో చేసారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ వి రామచంద్రయ్య శర్మ ఈవో లక్ష్మీ ప్రసన్న, సూపరిండెంట్ కొత్తపల్లి వెంకటయ్యమండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అబ్బోజు యాకస్వామి కార్యదర్శి కందుకూరి రాజేంద్ర చారి శ్రీపాద ఉప్పల చారి కడార్ల భాను చందర్అరేంద్ర అరవింద్ గాంధారి సంపత్ శ్రీపాద శ్రీరాములు, ముత్తోజు రాజునం గునూరు వెంకటేశ్వర్లు,మరోజు బిక్షపతి పెండోట రవీంద్ర చారిమత్తోజు రాము శ్రీపాద సోమేశ్వర చారీ గాంధాలా వీరచారీ కొండోజు సోమనర్సయ్య విశ్వబ్రాహ్మణ పండితులు కడార్ల లక్ష్మన్న కాసోజు నాగరాజు,నర్సింగోజు బ్రాహ్మచారీ కొండోజు వినయ్ చారీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



- ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించేది అభివృద్ధి చేయడానికే
- 500 వినాయక విగ్రహాలు ఉచిత పంపిణీ
- నియోజకవర్గంలో జాతర వాతావరణం
- వినాయకుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలి
- వినాయక విగ్రహాలతోనే నా ప్రస్థానం మొదలైంది
- ఓజో ఫౌండేషన్ ఛైర్మెన్ పిల్లుట్ల రఘు





# అభివృద్ధి చేస్తా ,అవకాశం ఇవ్వండి

**హుజూర్ నగర్,విశాలభారతి:** నియోజక వర్గానికి మరింత అభివృద్ధి చేస్తా ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండని హుజూర్ నగర్ బిసి నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. వినాయక చవితి సందర్భంగా ఆదివారం నియోజకవర్గం ప్రజలకు 500 విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో డప్పు చప్పులతో, కోలాటాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గంలో గత మూడు సంవత్సరాలుగా ఓజో ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. తన సేవ ప్రస్థానం వినాయక విగ్రహాలతోనే మొదలైందని ఆ వినాయకుని ఆశీస్సులతో హుజూర్నగర్ నియోజకవర్గంలోని ప్రతి తండా ప్రతి గ్రామానికి ఒక అన్నలా తమ్ముడిలా తోడుంటు ప్రతి ఒక్కరి సమస్య తెలుసుకొని వారి సమస్యకు పరిష్కారం చూపిస్తూ నియోజకవర్గంలో ఎక్కడ లేని విధంగా ఇప్పటివరకు మూడు సంవత్సరాలలో 1000 వినాయక విగ్రహాలు పంపిణీ చేశామని, 120 కి పైగా కనకదుర్గమ్మ విగ్రహాలు పంపిణీ చేశామని అన్నారు. మహాశివరాత్రి అన్నదానంలో దాదాపు 2 లక్షల పైగా ప్రజలకు అన్నదానం చేశానని, జాన్పాడు దర్గా దగ్గర ఎవరూ చేయలేని విధంగా 50,000 మందికి అన్నదానం చేసామని, దాదాపు 30 గ్రామాలలో బొడ్రాయి కార్యక్రమాలు,20 గ్రామాలలో ధ్వజస్థంబము కార్యక్రమాలు, ఎన్నో దేవలయాలకు అండగా నిలిచానని పేర్కోన్నారు. కులమతాలకు అతీతంగా దాదాపు 20 అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేశామని 100 విగ్రహాలు ఏర్పాటు చేయడమే లక్ష్యమని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులు , రంజాన్ తోఫా లు ఏర్పాటు చేశామని చర్చలకు సాయం చేస్తామని నిరుపేద ఆడబిడ్డ పిల్లలకు నియోజకవర్గ మొత్తం 5000 మందికి పైగా సహాయం చేసామని అన్నారు. ఎమ్మెల్యే కావాలని ఆశించేది ప్రజా సేవా చేయడానికే అని అన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ కోరుకునేది ఇంతకంటే మంచి అభివృద్ధి చేయడానికి అని రాబోయే రోజుల్లో ఒక్క అవకాశం ఇచ్చి చూడండి పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సేవ చేస్తానని తెలిపారు. నాతో నడుస్తున్న ప్రజలకి నాకు తోడుగా నిలుస్తున్న యువతకి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్య వాదములు తెలిపారు .ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.









# పిల్లలకు వినాయక విగ్రహాలను అందజేయడం అభినందనీయం

**ఎంపీపీ కొత్త వినీత రెడ్డి చేతుల మీదుగా పంపిణీ**

**చిగురుమామిడి,విశాలభారతి:** పిల్లలకు వినాయక విగ్రహాలను అందజేయడం అభినందనీయమని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.గణపతి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి స్వయంభు శ్రీపంచముఖ ఆంజనేయ స్వామి ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ పూజ్య గురు హుమేష్ స్వామిజీ ఆధ్వర్యంలో చిన్నపిల్లల్లో ఆధ్యాత్మిక జ్ఞాన,విజ్ఞానాన్నిరేకెత్తించాలనే సదుద్దేశంతో 11బాలగణపదలను వివిధ గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసుకున్నటువంటి 11మండపాల పిల్లలకు ఎంపీపీ వినీత రెడ్డి చేతుల మీదుగా ఆశ్రమం తరపున విఘ్నేశ్వరుని యొక్క విగ్రహాలను ఆదివారం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో మంచి ఆధ్యాత్మిక పరమైనటువంటి చైతన్యము, స్నేహితుల పట్ల అవగాహనమన యొక్క హిందూ సనాతనధర్మం పట్ల అవగాహన,పిల్లలలో చెడు ఆలోచనలను దూరం చేసి మంచి ఆలోచన వైపు పిల్లల యొక్క మానసిక స్థితి మలచాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉమేష్ స్వామి తెలిపారు.అందులో భాగంగానే విఘ్నేశ్వరుని యొక్క మండపాలు ఏర్పాటు చేసుకొని వచ్చినటువంటి పిల్లలందరికీ కూడా విగ్నేశ్వరుని విగ్రహాలుపంపిణీ చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ఈ యొక్క విఘ్నేశ్వరుని అనుగ్రహంతో మన భారతదేశం మొత్తం కూడా సుభిక్షంగా పాడిపంటలతో ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆశ్రమంలో ఉన్నటువంటి త్రినేత్ర మహా గణపతికి నవరాత్రి ఉత్సవాలో భాగంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గణపతి భక్తులు పెద్ద ఎత్తున ఉమేష్ స్వామీజీ చేతుల మీదుగా గణపతి మాలాధారణ ధరించారు.ఈ కార్యక్రంలో ఆలయ కమిటీ సభ్యులు భూపతి నరసింహ రెడ్డి,పణ్యాల రాజిరెడ్డి,తెరాల సత్యనారాయణ,ముక్కెర సదానందం,కోలుగురి మోహన్ రెడ్డి,నరేందర్ రెడ్డి,కోనేటి సాగర్, తెరాల అమర్,సునీల్,ప్రవీణ్ తోపాటు శిష్య బృందం తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ విజయభేరీకి భారీగా తరలిన నాయకులు

**తుంగతుర్తి, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ (తెలంగాణ తల్లి సోనియా గాంధీ)చేపట్టిన రాజీవ్ విజయబేరిని జయప్రదం చేయాలనే లక్ష్యంతో ఆదివారం తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామం నుండి రుద్ర రామచంద్రు ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలు దేరారు.బాణాసంచాలు కాల్చి,పార్టీ జెండాలను ఊపి వాహనాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల ఓ బి సి అధ్యక్షుడు రుద్ర రామచంద్రు మాట్లాడుతూ...రాష్ట్రంలో అధికారాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్న కాంగ్రెస్.. హైదరాబాద్ తుక్కుగూడలో విజయభేరి సభ నిర్వహించనుందని,సీడబ్ల్యూసీ సమావేశాల కోసం భాగ్యనగరానికి వచ్చిన పార్టీ అగ్రనేతలు సైతం బహిరంగ సభలో పాల్గొంటారని అన్నారు. యావత్తు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సోనియా గాంధీ పిలుపు కోసం ఎదురుచూస్తున్నారని, ఇందులో భాగంగానే స్వతంత్రంగా కార్యకర్తలు ఈ భారీ బహిరంగ సభకు బయలుదేరడం శుభ సూచికమని అన్నారు. తుక్కుగూడ సభ వేదికగా రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రధానంగా అమలు చేయనున్న ఆరు హామీల గ్యారంటీ కార్డును కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్మన్ సోనియాగాంధీ విడుదల చేయనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ పప్రభుత్వం దళిత బంద్ మోసం చేస్తున్నారని,గృలక్ష్మి బిల్లులో కూడా మోసం చేస్తున్నారని పేద ప్రజల్ని అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోర జలంధర్, మాజీ అధ్యక్షుడు గుండ గాని సోమయ్య, మాజీ సర్పంచ్ జక్కుల లింగయ్య, పార్టీ ఉపాధ్యక్షుడు పంజలా వెంకన్న,కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పంజాల సంతోష్, మండల మహిళా అధ్యక్షురాలు పులి సత్యమ్మ,తీగల శ్రీను, కట్ల వెంకన్న, జటంగి సుధాకర్,మట్టపెల్లి వెంకన్న,అబ్బగాని వేణు,రాజు,కప్పల శివ యాకయ్య,నవీను, శ్రీను,మహేష్, సన్ని, గణేష్ విరాసోములు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రధాని మోడీ బర్త్డే

**నల్గొండ, విశాల భారతి:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి 73వ జన్మదినం సందర్భంగా నల్గొండ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు మరియు పానగల్ లోని చారుమతి చైల్డ్ కేర్ సెంటర్లో పండ్లు పంపిణీ చేసిన బిజెపి నాయకులు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్ కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి గారు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి గారు నిమ్మల రాజశేఖర్ రెడ్డి కూతురు లక్ష్మారెడ్డి పకీరు మోహన్ రెడ్డి మండల వెంకన్న యాదగిరి చారి కనకయ్య గారు పోతేపాక లింగస్వామి గద్దం మహేష్ శాంతి స్వరూప్ ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.



# నేతి విద్యాసాగర్ ని కలిసిన ఎమ్మెల్యే చిరుమర్తి

**నకిరేకల్ విశాలభారతి:** నకిరేకల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్ ని వారి నివాసంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిరుమర్తి లింగయ్య ని ప్రకటించిన నేపథ్యంలో ఆయనకు నేతి విద్యాసాగర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జర్నలిస్ట్ పై దాడి సమాజానికి గొడ్డలి పెట్టు

**పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు, విశాల భారతి :** జర్నలిస్టుల స్వేచ్ఛను హరిస్తారా దాడులతో సమాధానం చెప్తారా? మీ నాయకుడు మీకు నేర్పిన శిక్షణ తరగతులు ఇవేనా? అంబేద్కర్ సెంటర్లో స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో విచక్షణ కోల్పోయిన ఎమ్మెల్యే అనుచరులు మీడియా మిత్రులపై దాడి చేయడం సిగ్గుచేటనీ పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఖండించారు. అంబేద్కర్ సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు సమాజం సిగ్గుపడేలా బిగ్ టీవీ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరిపై అందరూ చూస్తుండగానే దాడికి పాల్పడటం వారి గుండాయిజానికి పరాకాష్ట అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దాడిని తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు ఎల్లవేళలా అండగా ఉంటానని పాయం తెలిపారు.



# ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయం

**కోదాడ, విశాల భారతి :** కోదాడ పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్, ఏబీఎన్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ కుమారుడు రంజిత్ వికారాబాద్ మహావీర్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ అధ్యక్షతన రంజిత్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుడిమెట్ల రామకృష్ణ మాట్లాడుతూ పట్టుదలతో ఎంబిబిఎస్ సీటు సాధించిన రంజిత్ ను అభినందించారు. రంజిత్ సీటు సాధించడం కోదాడ పట్టణానికి ఎంతో గర్వకారణం అన్నారు. విద్యార్థులు రంజిత్ ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు కొలిచలం శ్రీను, ప్రధాన కార్యదర్శి గరిడేపల్లి రాము, కోశాధికారి గరిడేపల్లి మణికంఠ, గరిడేపల్లి మురళి, కొలిచలం నరేష్, గద్దె రాంబాబు, బానోతు రవి, తూనం సాయి తేజ పాల్గొన్నారు.



# సామూహిక సంకల్ప శక్తికి స్ఫూర్తి సమైక్యత దినోత్సవం

**వడ్త్య దేవేందర్ నాయక్**

**చిట్యాల,విశాలభారతి:**జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించు కుని దేవరకొండ పట్టణ గ్రంథాలలో మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాని యాదవ్, రైతుబంధు అధ్యక్షులు శిరందాసు కృష్ణయ్య లతో కలిసి దేవరకొండ మాజీ మున్సిపాలిటీ ఛైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ జాతీయ సమైక్యత దినోత్సవం ఒక విశేషమైన చారిత్రాత్మక సందర్భమని అన్నారు. ఇది ప్రజల పోరాటం, ఐక్యత మరియు స్ఫూర్తికి చిహ్నమని అభివర్ణించారు. విభిన్న సంస్కృతులు,సంప్రదాయాలు కలిగిన తెలంగాణ సెప్టెంబర్ 17, 1948న భారతదేశంలోని విలీనమై ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రంగా అవతరించిందని, ఇది సుదీర్ఘమైన పోరాటానికి పరాకాష్టగా గుర్తించబడిందని ఆయన అన్నారు.ఈ పోరాటం ప్రజల ఆకాంక్షలను కలిగి ఉందని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కేవలం పరిపాలనాపరమైన పునర్వ్యవస్థీకరణ మాత్రమే కాదని, ఉజ్వల భవిష్యత్తు కోసం సాగిన సైతాంతిక దృక్పథానికి నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సాగిన ప్రయాణం లెక్కలేనన్ని త్యాగాలు, అచంచలమైన సంకల్పం, ప్రత్యేక రాష్ట్ర కలను నెరవేర్చిందని గుర్తు చేశారు. అలాంటి పవిత్రమైన ఈ రోజున తెలంగాణా భవితవ్యాన్ని రూపొందించడంలో విశిష్ట పాత్ర పోషించిన దార్శనికులను, నాయకులను నేటి సమాజం స్మరించుకోవాలని ఆయన కోరారు. తెలంగాణా సాధన కోసం అవిశ్రాంతంగా ఉద్యమించిన మన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు మనస్ఫూర్తి గా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో వ్యవసాయం, విద్య, ఆరోగ్య సంరక్షణ, అన్ని రంగాలలో సమాన అభివృద్ధికి సంబంధించిన సమస్యలను పరిష్కరించి బంగారు తెలంగాణను నిర్మించడానికి అచంచలమైన అంకిత భావంతో కలిసి పని చేద్దామని జాతికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నక్క వెంకటేశ్ యాదవ్, బిక్కమల్ల శ్రీనివాస్, పట్టణ ప్రముఖులు, యువజన నాయకులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మద్విరాట్ విశ్వకర్మ యజ్ఞంలో రామరాజు యాదవ్పూజలు

**నల్గొండ, విశాల భారతి:** నల్గొండ పట్టణం రామగిరి రఘురామ కాంప్లెక్స్ లో విశ్వకర్మ యజ్ఞ నిర్వహణ కమిటీ సభ్యులు నిర్వహించిన మద్విరాజ్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమానికి ఆర్కేఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యామ కవిత దయాకర్ షాపింగ్ విశ్వకర్మ యజ్ఞ అధ్యక్షులు తాడోజు రాఘవచారి ఎంపిటిసి ఏరెడ్ల సరస్వతి సుధాకర్ రెడ్డి మరియు ఆచారి శ్రీరామదాసు బ్రహ్మచారి రాజు శ్రీనివాస్ చారి రామాంధచారి సంతోష్ సైదులు మరియు విశ్వకర్మ యజ్ఞ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ‘స్వచ్ఛత హీ సేవ’ ప్రారంభం



**వాజేడు, విశాల భారతి :** వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ లో పేరూరు ఆశ్రమ పాఠశాల వద్ద ‘స్వచ్ఛత హీ సేవ’ కార్యక్రమాన్ని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి నిర్వహించారు. ఆశ్రమ పాఠశాల వద్ద పిల్లలకు స్వచ్ఛత హి సేవ గురించి అవగాహన కల్పిస్తూ పిల్లలతో కలసి ఆ పరిసరాల్లో ఉన్నటువంటి చెత్త చెదారాన్ని పరిసరాలను శుభ్రపరిచారు మన చుట్టూ ప్రక్కలను పరిసరాలు ప్రతిరోజు శుభ్రంగా చేసుకోవాలని పిల్లలతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాలం సరస్వతి పంచాయతీ కార్యదర్శి ఉయ్క రమేష్ హాస్టల్ వార్డెన్ ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పిల్లలు పాల్గొన్నారు.



## ఎస్ఈఆర్టీ సెమినార్‌కు సింగరాజుపల్లి స్టూడెంట్ల ఎంపిక

**దేవరుప్పుల విశాల భారతి:** సింగరాజుపల్లి పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి సైన్స్ కార్యక్రమాలకు ముగ్గురు విద్యార్థినులు ఎ పికయ్యారు. ఈ నెల పన్నెండవ తేదీన మిల్లెట్స్ ( చిరుధాన్యాలు) పై జరిగిన జిల్లాస్థాయి సెమినార్ లో "మిల్లెట్స్ ఎ సూపర్ ఫుడ్ ఆర్ ఎ డైట్ ఫాడ్" అనే అంశం మీద మకట్లాడి పదవ తరగతికి చెందిన బి. వైష్ణవి పాల్గొని ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ నెల 19 వ తేదీన హైదరాబాదులో ఎస్ ఇ ఆర్ టి నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సెమినార్ లో వైష్ణవి పాల్గొంటుంది. మరియు పదహారవ తేదీ (శనివారం ) జనగామలో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్ కాంగ్రెస్ లో పదవ తరగతికి చెందిన కె. చరిత మరియు బి.సాహితి పాల్గొని "విద్యార్థులలో స్మార్ట్ ఫోన్ వాడక వ్యసనం, పిల్లల ఆరోగ్యంపై దుష్పరిణామాలు" ( అడిక్షన్ ఆఫ్ స్మార్ట్ ఫోన్ అండ్ ఇట్స్ ఎఫెక్ట్ ఆన్ చిల్డ్రెన్స్ హెల్త్) అనే అంశం మీద ప్రాజెక్టును సమర్పించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ ఇద్దరు విద్యార్థులు త్వరలో రాష్ట్ర స్థాయిలో సైన్స్ కాంగ్రెస్ లో పాల్గొననున్నారు. ఈ విద్యార్థినులకు జి. నిరంజని గైడ్ టీచర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ ముగ్గురు విద్యార్థినులలో మంచి ప్రతిభా సామర్థ్యాలున్నాయని వీరు మరిన్ని విజయాలు సాధించే అవకాశం ఉందని వీరి స్ఫూర్తితో ఇతర విద్యార్థులు కూడా వివిధ అంశాలలో ముందుకు రావడానికి ఆసక్తి చూపుతున్నారని ప్రధానోపాధ్యాయులు జి. కళావతి పేర్కొంటూ విద్యార్థులను చక్కగా ప్రోత్సహిస్తున్న సైన్స్ టీచర్ జి. నిరంజనిని, విద్యార్థుల విజయాలకు తోడ్పడుతున్న పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన వైష్ణవి, చరిత, సాహితిలను గ్రామ సర్పంచ్ జి. మల్లేషం, ఉపసర్పంచ్ కె. బుచ్చిరెడ్డి, వైస్ ఎంపిపి కె. విజయ్ కుమార్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ జె. మోహన్ మరియు తల్లిదండ్రులు అభినందించారు.

## మణుగూరులో మోడీ బర్త్‌డే వేడుకలు



**మణుగూరు, విశాల భారతి :** అమ్మ నాన్న వృద్ధాశ్రమం మణుగూరు నందు ఆశ్రయం పొందుతూ ఉన్న అనాథ వృద్ధుల సమక్షంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవం వేడుకలు పినపాక నియోజక వర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా పినపాక నియోజక వర్గ కన్వీనర్ భిక్షపతి హాజరై కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు అందజేశారు. వృద్ధులకు అన్నదాన వితరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలలో భారత దేశ కీర్తిని ఇనుమడింప చేస్తూ ఉన్నారని, దేశాన్ని ప్రపంచంలో విశ్వ గురువుగా చేసే ప్రయత్నం అమోఘంగా జరుగుతుందని, దేశం పట్ల ధర్మం పట్ల నిబద్ధత కలిగిన మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ అని అన్నారు. మరియు నేను సైతం సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆర్గనైజేషన్ ను నెలకొల్పి, అమ్మ నాన్న వృద్ధాశ్రమం ను నిర్వహిస్తున్న తార ప్రసాద్ కుటుంబ సభ్యులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శులు భీర రమేశ్ లు పాల్గొన్నారు.



## మంత్రి 'ఎర్రబెల్లి' ని కలిసిన గొల్ల కురుమలు

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలం,కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గొల్ల కురుమ కులస్తులు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ఎర్రబెల్లి దయాకర్ రావు ని పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరాఠీ కృష్ణ, కుల అధ్యక్షుడు మరాఠీ మల్లేష్,కుల నాయకులు కంచర్ల మల్లేష్, చిందం కొమురయ్య, చిందం అంజయ్య, కంచర్ల ఉప్పలయ్య, ఎల్లబోయిన కొమురయ్య, కెమిడీ అంజయ్య, చిందాల శ్రీశైలం, తాటిపెల్లి ఉప్పలయ్య, మరాటి సోమయ్య, మరాటి దయాకర్, కంచర్ల సోమయ్య, చిందం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నేత్రదానానికి ముందుకు రావాలి

**వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి**

**మహబూబాబాద్/ తొర్రూరు, విశాల భారతి:** నేత్రదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వైస్ ఎంపీపీ ఇట్టె శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఫతేపురం గ్రామంలో భవిరిశెట్టి లక్ష్మీ సోమయ్య కూతురు శైలజ ఇటీవల మృతి చెందగా, ఆమె నేత్రాలను దానంచేసి మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించారు. నేత్రదాత శైలజ సంస్మరణ సభను గ్రామంలో సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ..సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, ఆంధత్వంతో బాధపడుతున్న చిన్నారులకు దాతలు అందించే నేత్రాలు వారి జీవితాల్లో వెలుగును నింపుతాయన్నారు. నిత్యం అందమైన ప్రకృతిని, బాహ్య ప్రపంచాన్ని ఆస్వాదించే మనం... ఒక్క నిమిషం కళ్ళు మూసుకుంటే అంతా అంధకారమేనన్నారు. అదే నిత్యం అంధత్వంతో బాధపడే వారికి జీవితమంతా చీకటిగానే ఉంటుందని, అలాంటి వారిలోని అంధత్వాన్ని తొలగించేందుకు ఏకైక మార్గం నేత్ర దానమేనని స్పష్టం చేశారు. మరణం అనంతరం నేత్రదానం చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని, 9492781306 కు ఫోన్ చేసి నేత్రదానం చేయవచ్చు అన్నారు. శైలజ కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదాత కుమార్తె గాయత్రి, ఆమె భర్త రాజులకు అభినందన పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు సోమేశ్వర్ అల్లా బాబు కుల బంధువులు మిత్రులు లైన్స్ క్లబ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్

**రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**భద్రాద్రి కొత్తగూడెం, విశాల భారతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయం నందు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆవిష్కరించారు. తొలిత జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రియాంక అలా , జిల్లా ఎస్పీ వినీత్ , ఇతర జిల్లా ఉన్నతాధికారులు వారికి పుష్పగుచ్చాలతో ఘన స్వాగతం పలకారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు , కొత్త రాష్ట్రమైన తెలంగాణ దేశంలోనే అభివృద్ధిలో ముందున్నదని అన్నారు, సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశంలోని నెంబర్ వన్ గా నిలిచింది అన్నారు, తెలంగాణ ప్రజలు జాతీయ సమైక్యతకు చిహ్నం అని అన్నారు, దేశ సమగ్రత సమైక్యతకు తెలంగాణ పాటుపడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ప్రభుత్వ అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





## భూస్వాముల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన 'కాసం'..

**సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రమేష్**

**దేవరుప్పుల, విశాల భారతి:** భూస్వాముల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన పోరాటయోధుడు కాసం కృష్ణమూర్తి అని సీపీఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. దేవరుప్పుల మండలం,నీర్మాల గ్రామంలో ఆదివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సందర్భంగా అ గ్రామశాఖ కార్యదర్శి పయ్యావుల బిక్షపతి ఆధ్వర్యంలో కాసం కృష్ణమూర్తి స్థూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సింగారపు రమేష్ మాట్లాడుతూ సాయుధ పోరాటం ఆరంభంలో కృష్ణమూర్తి జైలు నుంచి తప్పించుకొని పార్టీ పిలుపులో భాగంగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని తెలంగాణ పల్లెల్లోకి విస్తృతంగా తీసుకపోయాడని.. ధాన్యాన్ని వసూలు చేయకుండా అడ్డుకోవడం, పటేల్, పట్వార్‌ల వద్ద గల రికార్డులను లాక్కోవడం, పన్ను వసూళ్ళు నిరాకరించడం, పన్నులు చెల్లించకుండా ఉండటం వంటి కార్యక్రమాలలో పాల్గొన్నారని..మోత్కూరు ప్రాంతంలో గడ్డం అమీన్ ఆగడాలు పెట్రేగిపోయి, రజాకారులతో కలిసి అనేక గ్రామాలపై దాడిచేశిన సమయంలో కృష్ణమూర్తి తన దళంతో అమ్మనబోలుకు చేరుకొని అక్కడి ధాన్యాన్ని బండ్లపై పోలీసులు తీసుకవెళ్తుంటే ప్రతిఘటించి ఆ ధాన్యాన్ని ప్రజలకు పంపిణీ చేశాడని.. దాంతో మోత్కూరు సమీపంలో బొడ్డుగూడెం గ్రామానికి ఆర్మీ వచ్చి, కృష్ణమూర్తిపై నిఘా పెట్టిందని..ఆర్మీ నుండి కాపాడుకోవడానికి తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి కృష్ణమూర్తి తన దళ సభ్యులకు వివరించాడని..ఉద్యమంలో పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి తదితరులతో కలిసి పనిచేశాడని..సుందరయ్య సూచనతో రక్షణ నిమిత్తం రాచకొండ ప్రాంతానికి వెళ్ళి అక్కడ దళాలను సిద్ధం చేసి గ్రామాల్లోకి వెళ్ళి ప్రదర్శనలు చేశాడని..గ్రామీణ ప్రజలకు కమ్యూనిస్టుల గురించి తెలియజెప్పి, వారిలో చైతన్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడుగా ఈ ప్రాంత బిడ్డగా సుపరిచితుడైన కాసం ఆశయాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ ,రవి,యాకయ్య ,కూమర్ ,నీల రమేష్ , ఉప్పలయ్య , నర్సింహులు , యండి మహ్మద్ , అంజయ్య ,షపద్దిన్,యాదగిరి పాల్గొన్నారు.



## యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా మల్లేశ్‌యాదవ్

**చౌటుప్పల్ టౌన్, విశాల భారతి:** అఖిల భారత యాదవ మహాసభ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా పంతంగి గ్రామానికి చెందిన చినుకాని మల్లేశ్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని ఆదివారం చౌటుప్పల్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉండబోయిన అయోధ్య యాదవ్ చినకాని మల్లేష్ యాదవ్ కు అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన చినుకాని మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ జిల్లాలో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్థిక సామాజిక సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం రాజీలేని పోరాటం చేస్తానని తెలియజేశారు మా ఎన్నికలకు సహకరించిన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యవర్గానికి వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య యాదవ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుకల శ్రీనివాస్ యాదవ్ మండల కోశాధికారి నల్ల పర్వతాలు యాదవ్ మండల ఉపాధ్యక్షులు నల్ల గణేష్ యాదవ్ నాయకులు ఎర్రసాని సతీష్ యాదవ్ బో డసు శంకర్ యాదవ్ చౌటుప్పల్ మల్లికార్జున స్వామి దేవాలయం అధ్యక్షులు ఆవుల యేసు యాదవ్ ప్రధాన కార్యదర్శి మార్గం నరసింహ యాదవ్ మార్గం వెంకటేష్ యాదవ్ మండల నాయకులు రేఖా జంగయ్య యాదవ్ గజ్జి పాండు యాదవ్ ముక్కర్ల రాజు యాదవ్ చినుకాని బుచ్చయ్య యాదవ్ సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకాని శివప్రసాద్ యాదవ్ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి చేయూత

**తుంగతుర్తి , విశాల భారతి:** తుంగతుర్తి మండలం దేవునిగుట్ట తండాకి చెందిన గుగులోతు దేశ ఇటీవల చనిపోయారు. వారి దశదిన కర్మకి హాజరై వారి ఫొటోకు పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శించి 50 కేజీ రైస్ బ్యాగ్ అందజేసిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ తాడోజు ఆచారి, ఇది నా మోక్ష ఇన్చార్జి గుగులోతు జయపాల్ నాయక్, గుండ దుర్గయ్య, అంబటి రాములు, వెంకన్న నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్ ఉపాధ్యక్షులు సుధాకర్, ఫౌండేషన్ సభ్యులు మరియు గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరును స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకోవాలి

**మహబూబాబాద్/తొర్రూరు, విశాలభారతి:** తొర్రూరును స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుకునేందుకు అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ పుప్పాల సరస్వతి లు అన్నారు. ఇండియన్ స్వచ్ఛత లీగ్ కార్యక్రమంలో భాగంగా పురపాలక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని 5, 6 వార్డుల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అంగడి ముత్యాలమ్మ గుడి సమీపంలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. చైర్మన్, కమిషనర్ లు మాట్లాడుతూ.. మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. అధిక మొత్తంలో నిధులు వెచ్చిస్తుండటంతో ప్రగతిపథంలో దూసుకుపోతున్నాయన్నారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల సహకారంతో తొర్రూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నట్లు వివరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పట్టణ వాసులు సహకారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఏఈ రంజిత్, మేనేజర్ కట్ట స్వామి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**మహబూబాబాద్/ తొర్రూర్, విశాల భారతి:** తొర్రూర్ పట్టణ కేంద్రంలో విశ్వకర్మ స్వర్ణకార సంఘ బంధువులు సమిష్టిగా విశ్వకర్మ భగవానుని దీప ప్రజ్వలన చేసి చిత్రపటముకు పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి , పతాక ఆవిష్కరణ ఆవిష్కరించడం జరిగింది.విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకన్న కోశాధికారి పోలోజు బిక్షపతి,అధ్యక్షులు మామిండ్ల పల్లి నాగేష్, మాట్లాడుతూ..విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ స్వర్ణ కారులందరూ కలిసి మెలిసి ఉండాలని అందరూ ఐక్యతతో ఉన్నప్పుడే ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలు హక్కులు లభిస్తాయని అన్నారు.దేవుడు దైవిక వాసిల్పి ఆయన విశ్వకర్మ పుట్టినరోజు నిర్వహించే పండుగ ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం,సెప్టెంబర్ 17 విశ్వకర్మ పూజను నిర్వహిస్తారు, హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మ స్వయంభుగా ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడని తెలిపారు, తొర్రూర్ పట్టణ బులియన్ అధ్యక్షులు తంగళ్ళపల్లి విష్ణు, గౌరవ అధ్యక్షులు గజ్జల ఉపేంద్ర చారి కందగట్ల సోమశేఖర్, మరియు అలువాది సత్యనారాయణ, పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పానుగంటి శ్రీను, ఇటికల రాధాకృష్ణ , ఇటికాల శ్యామ్ సుందర్, గజ్జల శోభన్ బాబు, మోత్కూరి రాజేంద్ర చారి,కల్లూరి శరత్, మదుపు రాఘవాచారి, పూసాల భాస్కరాచారి, ఆకారపు నవీన్ ,దురుసోజు నాగేశ్వరావు, గజ్జల శ్రీనివాస్, దాసరోజు రమేష్ ,దాసరోజు జగదీష్ మారోజు శుభాష్ ,తదితర స్వర్ణకారులు పాల్గొన్నారు.



## ఉచిత మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**చౌటుప్పల్ టౌన్, విశాల భారతి:** ఆదివారం రోజున పర్యావరణము పరిరక్షించే ఉద్దేశంతో భారత సేవా సహకార ఫోరం ఆధ్వర్యంలో బసవరాజు శ్రీనివాస్ గారు చైర్మన్ బి ఎస్ ఎస్ సహాయ సహకారంతో ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఒక విగ్రహాలను చౌటుప్పల్ పట్టణ కేంద్రాల్లో ట్రినిటీ స్కూల్ ఎదురుగా ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను ట్రినిటీ విద్యాలయం చైర్మన్ మరియు ప్రిన్సిపల్ కే వి బి కృష్ణరావు గారు మరియు శ్రీమతి వుజ్జిని మంజుల గార్ల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మంజుల గారు మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజించాలి పర్యావరణాన్ని పరిరక్షించాలనీ తెలిపారు ఈ కార్యక్రమంలో భారత సేవా సహకార ఫోరం చౌటుప్పల్ మరియు ఉమ్మడి నల్గొండ ఇంచార్జ్ బొజ్జల్ల మురళి ట్రినిటీ పి ఈ టీ మహేష్ గౌడ్ నవ్య పాల్గొన్నారు.



## విజయభేరి సభకు తరలిన 'పాలేరు' లీడర్లు

**తిరుమలాయపాలెం, విశాల భారతి :** పాలేరు కాంగ్రెస్‌నేత, టీపీసీసీ మెంబర్ రాయల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 100 కార్లతో ఆదివారం తుక్కుగూడలోని కాంగ్రెస్‌విజయభేరి సభకు తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, హాజరుకానున్నారు, ఈ సభకు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మొదట నాలుగు మండలాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కేసీఆర్ చెప్పే మోసపు మాటలు ప్రజలు నమ్మడం లేదని ఆయన తెలిపారు.పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని రాయల నాగేశ్వరరావు చెప్పారు.





# ప్రపంచ చరిత్రలో తెలంగాణ పోరాటం ప్రత్యేకం

- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
- ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం
- హాజరైన ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఎస్పీ

**నల్లగొండ, విశాలభారతి:** ప్రపంచ పోరాటాల చరిత్రలో తెలంగాణా పోరాటం ప్రత్యేకమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా గుత్తా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర్య సమరయోధులందరికీ జోహార్లు తెలిపారు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డ మీద అసమాన త్యాగాలు చేశారన్నారు. ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణా అభివృద్ధికి నాంది పలికిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం విద్య, వైద్య, వ్యవసాయ, నీటి పారుదల, సంక్షేమ, విద్యుత్ రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలైన రైతు బంధు, రైతు భీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు, వంటి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు అని, తెలంగాణ ప్రాంతం భారత్ యూనియన్‌లో విలీనమై నేటికి 75 సంవత్సరాలు పూర్తి చేసుకొని 76వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా సమైక్యతా దినోత్సవానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, జిల్లా న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలంద రికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, యస్.పి అపూర్వ రావు, జడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, రవీంద్ర కుమార్ నాయక్, నోముల భగత్ కుమార్, చిరుమర్తి లింగయ్య , కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందాడి సైదిరెడ్డి , జిల్లా అడిషనల్ కలెక్టర్లు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్, అధికారులు, స్థానిక నేతలు, తదితరులు పాల్గొన్నారు.




## చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా దీక్షలు

**భద్రాచలం, విశాల భారతి :**చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా.. భద్రాచలం టీడీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో ఆదివారం ఒకరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షను టీడీపీ సీనియర్ నాయకులు అడుసుమిల్లి జగదీశ్‌కృష్ణా, మోపిదేవి జడ్పీటీసీ మల్లికార్జున్, మోత్కూరి వీరయ్య, రామారావు, పరిమి శ్రీను ప్రారంభించారు. ఈ దీక్షా శిబిరాన్ని పార్టీలకు, కులాలకు అతీతంగా భద్రాచలం పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రైవేట్ స్కూల్స్ రోటరీ క్లబ్ లయన్స్ క్లబ్ కమ్మ సేవా సమితి మాల మహానాడు ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్ పార్టీ సిపిఎం పార్టీ సిపిఐ పార్టీ జనసేన పార్టీ సంఘీభావం తెలుపడం జరిగింది. సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరు కూడా మాట్లాడుతూ ముక్తకంఠంతో చంద్రబాబు అరెస్టును ఖండించడం జరిగింది. ఈ దీక్షలో కొమరం ఫణీశ్వరమ్మ కొడాలి శ్రీనివాస్ షేక్ అజీమ్, ఖమ్మంపాటి సురేష్ కుంచాల రాజారాం అభినేని శ్రీనివాస్ తాళ్లూరు చిట్టిబాబు కోనేరు రాము రాంబాబు పుట్టి రమేష్ సిరిపురపు రాము మువ్వా శీను రవికుమార్ వల్లనేని చందు రంజిత్ రవితేజ మహిళలు అనసూయ భాగ్యలక్ష్మి గౌతమి చుక్కమ్మ సీత మనీ రవణమ్మ నారాయణమ్మ తదితరులు మరియు వందల సంఖ్యలో ప్రజలు వచ్చి సంఘీభావం తెలిపారు.



## అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్

- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- భద్రాచలం' అభివృద్ధికి సీఎం ప్రత్యేక కృషి
- భద్రాచలంలో ' డబుల్'ఇండ్ల పరిశీలన

**భద్రాచలం, విశాల భారతి:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ, మనుబోతుల చెరువు ఏరియాలలో నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్ రావు , ఆర్డీవో మంగీలాల్ తోకలిసి పరిశీలించారు. అదేవిధంగా ప్రస్తుతం జరుగుతున్న 'డబుల్' ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందిస్తామని ఆయన అన్నారు. ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వం పూర్తి ఖర్చులతో కట్టించి ఇవ్వాలని ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని మంచి ఆలోచనతో సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ పథకం గ్రామాలు పట్టణాలలో కట్టించి ఇస్తున్నారని అన్నారు. వారం రోజుల్లో నిర్మాణం పూర్తి ఇళ్లను పంచుతామని తెలిపారు. అన్ని వర్గాల వారికి అభివృద్ధి సంక్షేమ పథకాల అందిస్తూ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న సూపరిపాలనలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందన్నారు. దేశంలోనే అద్భుత అభివృద్ధి సంక్షేమంలో సకల జనులను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లి ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుంది అన్నారు. భద్రాచల నియోజకవర్గ అభివృద్ధికి గౌరవ సీఎం కేసీఆర్ కట్టుబడి ఉన్నారని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్ రావు గెలుపు నకు కృషి చేస్తాయని ఆయన అన్నారు నియోజకవర్గ ప్రజలు ఆయనను ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## సాయుధ పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం

**మునగాల, విశాల భారతి:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని నేటితరం కొనసాగించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం స్థానిక మండల పరిధిలోని జగన్నాథపురంలో కోదాడ నియోజకవర్గస్థాయి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ బుర్రి శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం అమరవీరులకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ కమ్యూనిస్టుల నాయకత్వం సాగిన పోరాటం ఆ పోరాటానికి సంబంధం లేని బీజేపీ, బీఆర్ఎస్‌పార్టీలు తప్పుడు వాదనలు చేస్తున్నాయని వారు అన్నారు. నాడు తెలంగాణలో సాగిన పోరాట ఫలితంగా నాలుగు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారు. మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు కల్పించింది కమ్యూనిస్టులేనని వారు అన్నారు. బిజెపి ఆ పోరాటాన్ని మత రంగు పూసి హిందూ ముస్లిం మధ్య ఘర్షణగా సృష్టిస్తుందని వారు అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితంగా దేశంలో భూ సంస్కరణల చట్టం, కౌల్దారి రక్షణ చట్టం, పౌర హక్కులు వచ్చాయని వారన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితమే తెలంగాణలో రాచరిక పాలన అంతమైదని అన్నారు. నేడు కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ రాష్ట్రంలో బీఆర్ఎస్ గడిచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో పేద ప్రజలపై మోయలేని భారాలు మోపిందని విమర్శించారు. నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతున్నాయని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ సత్యనారాయణ, మిట్టగనుపుల ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కార్యవర్గ సభ్యులు షేక్ సైదా, వెంకన్న, కొండారెడ్డి, విజయలక్ష్మి, స్వరాజ్యం, స్టాలిన్ రెడ్డి, చిలుకూరు సిపిఎం మండల కార్యదర్శి నాగటి రాములు, సింగిల్ విండో డైరెక్టర్ వెంపటి వీర బ్రహ్మం, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

**జఫర్ గడ్, విశాల భారతి :** జనగామ జిల్లా జఫర్గడ్ మండలంలోని వడ్డేగూడెంకు చెందిన మంచాల సాంబరాజు కొన్ని రోజుల కింద అనారోగ్య సమస్యల వల్ల మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆదివారం జఫర్గడ్ పాఠశాల 2001-02 ఎస్ఎస్సీ బ్యాచ్ కి చెందిన మంచాల సాంబరాజు యొక్క టెన్త్‌క్లాస్‌మిత్రులందరు కలసి బాధిత కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని మంచి సదుద్దేశంతో అతని యొక్క ఇద్దరు ఆడపిల్లల పైన 45 వేల రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ రూ.5 వేల నగదు, 75 కిలోల బియ్యం ఇతర సరుకులు అందించడం జరిగింది. మంచాల సాంబరాజు యొక్క కుటుంబంతో,పిల్లలతో మాట్లాడి ధైర్యం చెప్పుతూ ముందు ముందు కూడా మీకు మా మిత్రులందరి తరపున సహాయం ఎప్పుడైనా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సముద్రాల సోమనర్సయ్య, రాజు,అరుణ్,కే.అనిల్, జితేంద్ర ప్రసాద్,బి.అనిల్, సురేందర్,రామతార, అశోకు,రవి,కిరణ్,కృష్ణ, నరేష్,రమేశ్,యాదగిరి మొదలైన మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.





## మట్టి వినాయకులను పూజిద్దాం

- డిసిసిబి డైరెక్టర్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా

**ఆమనగల్లు, విశాల భారతి:**పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలనే పూజిద్దామని డిసిసిబి డైరెక్టర్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్త అన్నారు. గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారము ఉదయము కడ్తాల్ పట్టణ కేంద్రంలో 1000 మట్టి గణపతి విగ్రహాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత 9 సంవత్సరాల నుండి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాలను ఏటా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మట్టి వినాయకులను పూజిద్దామని, పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దశరథ నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, రైతు అధ్యక్షులు జోగు వీరయ్య, ఉపసర్పంచ్ రామకృష్ణ, ముద్విన్, కడ్తాల్ రైతు అధ్యక్షులు జంగయ్య, నర్సింహా, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి రామగుప్త, వీరేంద్ర గుప్తా, భద్రయ్య, పంతులు శ్రీధర్, శ్రీమన్నారాయణ, మూర్తి, వార్డ్ సభ్యులు రామచంద్రి, నాయకులు గణేష్, నర్సింహా, సాయి, రవి గుప్తా, వాసుదేవు గుప్తా, సతీష్, శ్రీకాంత్, మహేష్, అంజి, ఉపేందర్, సురేష్, సాయి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో పథకాల అమలు !

- దళిత బంధు, బీసీ సాయం బీఆర్ఎస్ బంధువులకేనా?
- గులాబీ పార్టీకి మద్దతిస్తేనే 'దళిత బంధు'లో పేరు.
- ఆ పార్టీ సర్పంచ్‌లు ఉన్న గ్రామాల్లోనే లబ్ధిదారుల ఎంపిక
- 'పినపాక' లో రెండో విడత లోను అనర్హుల పేర్లే..?
- ప్రభుత్వ పథకాల అమలుపై నియోజకవర్గంలో విమర్శల వెల్లువ



**మణుగూరు, విశాల భారతి :** దళిత బంధు పథకం అధికార పార్టీ నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు కాసుల వర్షం కురిపించనుందా..? సొంత పార్టీ వారికే లాభం చేకూరనుందా..? బీఆర్ఎస్ మద్దతుదారులయిన సర్పంచ్ ఉన్న గ్రామాలనే ఎంపిక చేస్తున్నారా..? లబ్ధిదారులతో ముందస్తు ఒప్పందం చేసుకుంటున్నారా..? చెరో సగం డబ్బులు పంచుకునేందుకు రంగం సిద్ధమైందా..? అంటే క్షేత్రస్థాయిలో పరిస్థితులు అవుననే చెబుతున్నాయి. పినపాక నియోజకవర్గం లో పరిస్థితి ఇలాగనే ఉంది. దళిత బంధు పథకం నేతలు, నాయకులు, కార్యకర్తలకు బంధువుగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ఏ ప్రభుత్వ పథకానికైనా లబ్ధిదారులు ఎంపిక కోసం కొన్ని మార్గదర్శకాలు ఉంటాయి, ఆ నిబంధనల ప్రకారమే ఎంపిక జరగాలి కానీ ఈ దళిత బంధు పథకానికి ఎలాంటి మార్గదర్శకాలు లేవు. దీంతో ఎంపిక ప్రక్రియ పూర్తిగా రాజకీయ అధికారులు, ఎమ్మెల్యేల చేతుల్లోకి వెళ్లిపోయింది. దళితులు వారి కాళ్లపై వారు నిలబడేలా ఉపాధి మార్గాలు చూపి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు అనే పథకాన్ని అమలు చేస్తోంది. కానీ పినపాక నియోజకవర్గం లో తమ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులకే లబ్ధి చేకూరేలా జాబితా సిద్ధం చేస్తున్నారు. మీకు లబ్ధి చేకూరుస్తామని తమకు సగం డబ్బులు ఇవ్వాలని ముందస్తు ఒప్పందాలు చేసుకుంటున్నారు, ఒక్కో లబ్ధిదారులు నుంచి రెండు నుంచి మూడు లక్షల వరకు ఒప్పందం మాట్లాడుకుంటున్నారు. మొత్తానికి 'దళిత బంధు'లో వసూళ్ల పర్వం మొదలైంది. దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఎమ్మెల్యేలకు ఇవ్వడంతో మండలాలు గ్రామాల్లో ఉండే ప్రజాప్రతినిధుల పెత్తనం ఎక్కువైపోతుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టులకి రెండవ విడతలో దళిత బంధు ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. మణుగూరు ప్రాంతానికి చెందిన ఒక దళిత జర్నలిస్టు ప్రింట్ మీడియా లో పనిచేస్తున్నాడు సదరు జర్నలిస్ట్ కి , మూడు నెలల కింద బైక్ యాక్సిడెంట్ జరిగి కాలు విరిగింది. హైదరాబాద్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకొని తిరిగి మణుగూరు కి తిరిగి వచ్చాడు. అతనికి మోకాలు విరగడంతో అతని కుటుంబం అతని పైనే ఆధారపడి బ్రతుకుతున్నారు. గత ఐదేండ్ల నుంచి విలేకరి వృత్తినే నమ్ముకొని గౌరవంగా బ్రతుకుతున్నాడు. అతనికి కాలు విరగడంతో అతని కుటుంభానికి పోషణ భారమైంది. ఆపరేషన్ చేసిన డాక్టర్స్ అతను ఇక జీవిత కాలం నడవలేడు, గట్టిగా పని చేయలేడు అని చెప్పారు. దీంతో చేసేది ఏమీలేక అతను మణుగూరులోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపుకు వెళ్లి దళిత బంధు పథకానికి దరఖాస్తు పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యేని కలువగా.. మీకు ఇప్పుడు ఏమి లేదు, మూడో విడతలో ఇస్తాము అని చెప్పారు. ఒకపక్క అతని కుటుంబ పోషణ భారమై అతని కాలు విరిగిన పరిస్థితి చూసి, అతను జీవితకాలం నడవలేడు, గట్టిపని ఏమి చేయలేడు, ఆ విలేకరి కుటుంబానికి, నేనున్నాను అని అండగా నిలబడాల్సింది పోయి, 'నేను దమ్మున్న ఎమ్మెల్యే, ఆపద వస్తే నేనుంటాను.. అని గొప్పలు చెప్పిన ఎమ్మెల్యే ఈ విధంగా సమాధానం చెప్పడం ఎంతవరకు సబబు అని స్థానికులు చర్చించుకుంటున్నారు.

**జర్నలిస్టుకే ఇలా జరిగితే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి ..?**

ఈ విధంగా సమాధానం చెప్పడం చూస్తుంటే దళిత బందులో రాబందులు ఉన్నారని తెలుస్తోంది. సీఎం కేసీఆర్ దళిత బంధు పథకం, ఎస్సీలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే సదుద్దేశంతో క్యాన్సర్, కిడ్నీ వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకి, ఇలాంటి నిరుపేద దళిత కుటుంబాలకి, కుటుంబాన్ని పోషించుకోలేని దళితులకి ఇవ్వాలని కేసీఆర్ చెప్పారు. కానీ పినపాక నియోజకవర్గం లో మాత్రం బీఆర్ఎస్ కార్యకర్తలకు, ఆ పార్టీ జెండా మోసిన వాళ్ళకి, నాయకులకి, బీఆర్ఎస్ కి మద్దతు ఇచ్చే వారికి మాత్రమే ఈ దళిత బంధు పథకం లో పేరు చేరుస్తున్నారని స్పష్టంగా అర్థమవుతోంది. మణుగూరులో ప్రభుత్వ పథకాలు కావాలంటే ఆ అధికారి చుట్టూ ప్రదక్షిణలు చేయాలి అలా చేస్తేనే పథకాలు ఇస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ పథకాలు అంతా ప్రజాప్రతినిధుల కనుసనల్లోనే నడుస్తున్నాయి, అధికార పార్టీ నాయకుల అక్రమాలకు దళిత బంధు పథకం కేంద్రంగా మారిందని ఈ పథకం పేరిట మరోసారి దళితులను మోసం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందేలా చూడాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.



# చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దండి..

**ఆమనగల్లు, విశాల భారతి:** ఆమనగల్లు మున్సిపాలిటీని చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ ఛైర్మన్ రాంపాల్ నాయక్, కమిషనర్ శ్యాంసుందర్ కోరారు. ఆదివారం ఇండియన్ స్వచ్ఛత లీగ్ లో భాగంగా ఆమనగల్లు పట్టణంలో స్వచ్ఛతపై ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పాలకమండలి సభ్యులు, సిబ్బంది అన్ని వార్డులలో తిరిగి చెత్తను సేకరించి తరలించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్పల్లిలో వంద పడకల ఆసుపత్రికి స్థలం పరిశీలన

**ధర్పల్లి, విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన రూ.33 కోట్ల 15 లక్షల వ్యయంతో కూడిన వంద పడకల దవఖాన పనులను టిఎస్ఆర్టిసి చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ధర్పల్లి మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి రూ.33 కోట్ల 15 లక్షలతో వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణం కోసం సహకరించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆసుపత్రి వల్ల సిరికొండ మండలం, ధర్పల్లి మండలం చుట్టుపక్కల 60 గ్రామాల ప్రజలకు



మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. మంత్రి హరీష్ రావు జిల్లా పర్యటనలో భాగంగా ధర్పల్లి గ్రామానికి వచ్చే వారం రోజుల్లో రానున్నారని ఆయన తెలిపారు. వంద పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు వైద్య సేవలకు అంతరాయం కలగకుండా తాత్కాలికంగా వేరే భవనాన్ని చూస్తున్నామని అప్పటివరకు అందులో వైద్య సేవలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ ఉపాధ్యక్షులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, మండల అధ్యక్షులు మహిపాల్ యాదవ్, స్థానిక సర్పంచ్ బాల్ రాజు , సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు శేఖర్, సొసైటీ చైర్మన్ చెలిమేల మల్లికార్జున్, రైతు సమన్వయ సమితి రాజ్ పాల్ , హన్మంతు రెడ్డి, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ దేవేందర్ , సురేందర్ గౌడ్, గోలెం గంగాదాస్, సుభాష్, చెలుమెల రంజిత్, నజీర్, ఎస్పి లింగం, అర్గుల రాజేశ్వర్, గోపాల్ బి.యన్.రెడ్డి , మజీద్, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు ఎంపిటిసిలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్లు సొసైటీ డైరెక్టర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**ధర్పల్లి, విశాల భారతి:** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ధర్పల్లి మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా జరుపుకున్నమని భాజపా మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి తెలిపారు. అలాగే విశ్వకర్మ జయంతి సందర్బంగా బ్రహ్మంగారి మందిరంలో విశ్వకర్మ జయంతి పూజా కార్యక్రమనికి ముఖ్య అతిథి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నిజామాబాద్ రూరల్ ఇన్చార్జి దినేష్ కులచారి విచ్చేసి పూజమహోత్సవము, అన్నదాన సత్రంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కులచారి దినేష్ మాట్లాడుతూ భావితరాలకు పూలదారులేస్తున్నటువంటి భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా మండల భాజపా కార్యాలయంలో దేశ ప్రధాని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి, మహిపాల్ యాదవ్, కర్క గంగారెడ్డి, పాల్ది గంగాదాస్, రాజేందర్ గౌడ్, కర్క బాల్ రెడ్డి, సిహెచ్ నవీన్, గొల్ల మల్లయ్య, మేతరి నారాయణ, బాడిద రెడ్డి , శ్రీకాంత్, రాజు, రాజశేఖర్, రానా, నాగయ్యల్ల ఎంకన్న, కుంట మోహన్, తాళ్ల రాము, హీరో షోరూం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

- విజయభేరి సభతో కాంగ్రెస్ లో నయా జోష్
- తుక్కుగూడకు బయలుదేరిన కల్వకుర్తి నియోజకవర్గ నాయకులు

**ఆమనగల్లు, విశాల భారతి :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయభేరి భారీ బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి తదితర ప్రాంతాల నుంచి వందలాది వాహనాల్లో కాంగ్రెస్ జెండాలతో నాయకులు, కార్యకర్తలు సరికొత్త ఉత్సాహంతో భారీ సంఖ్యలో కదిలారు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి వాహనాలతో నిండిపోయింది. రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, అయిళ్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వేల సంఖ్యలో తుక్కుగూడ బయలుదేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం హస్తం హవా నడుస్తుందని, అధికార పార్టీకి రోజులు దగ్గరకు పడ్డాయానిన్నారు. విజయభేరి కి బయలుదేరిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు బిచ్య నాయక్, జగన్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాములు, నాయకులు వెంకటేష్, జహంగీర్ బాబా, రవికాంత్ గౌడ్, గుజ్జుల మహేష్, అలీం, కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, రాజు, ఫరిద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ఆమనగల్లు, విశాల భారతి :** కడ్తాల మండలం మైసిగండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సభవత్ వినోద్ నాయక్, రాము నాయక్, సాయి నాయక్, సాయికుమార్ నాయక్ లు మైసిగండి గ్రామంలో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారిని కాంగ్రెస్ పార్టీ కాండువ కప్పి సాధణంగా ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవడానికి వరంగల్ రైతు డిక్లరేషన్, సరూర్ నగర్ యూత్ డిక్లరేషన్, సోనియాగాంధీ ప్రకటించిన ఐదు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హీరాసింగ్ నాయక్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జవహర్ లాల్ నాయక్, స్టాలిన్ కిషన్ నాయక్, రాము నాయక్, రమేష్, తులసిరామ్, హీరా, శివ, విజయ్, సుధీర్, చిన్న, పీటర్, సుమన్, వెంకటేష్, చందు మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# రెబ్బనలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దీనోత్సవ వేడుకలు

**కొమురంభీమ్ ఆసిఫాబాద్, విశాల భారతి:** కొమురం భీమ్ జిల్లా, రెబ్బనలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గోలెం తిరుపతి భారతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాళాపన చేసారు. ఈ సందర్బంగా కొమురంభీమ్ జిల్లా పార్లమెంటరీ కో కన్వీనర్ కొలిపాక కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తా అన్న కెసిఆర్ మాట మర్చి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ కొట్టారన్నారు. రానున్న రోజుల్లో కచ్చితంగా రాష్ట్రంలో బిజెపి పాలన ఏర్పడుతుందని.. వచ్చే తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని తెలిపారు. మోడీ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పరిచి ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రభారీ సుదర్శన్ గౌడ్, మండల సెక్రెటరీ ఓదెలు, టౌన్ ప్రెసిడెంట్ గాజుల మల్లేష్, నాయకులు కనకయ్య, లక్ష్మి నారాయణ, పూర్ణచందర్ పాల్గొన్నారు.




# అంగన్వాడీలకు సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు

**బెల్లంపల్లి, విశాల భారతి:** తెలంగాణ రాష్ట వ్యాప్తంగా కొనసాగుతున్న అంగన్వాడీ సమ్మెలో భాగంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో 7వ రోజు సమ్మెలో తెలుగుదేశం పార్టీ, దాని అనుబంధ సంస్థ టి.ఎన్.టి.యు.సి నాయకులు సంగీబావం తెలిపారు. టి.ఎన్.టి.యు.సి నాయకులు మణి రామ్ సింగ్ మాట్లాడుతూ అంగన్వాడీలు కోరుతున్న డిమాండ్ లు న్యాయపరమైనవే అని.. కనీస వేతనం, ప్రమాద బీమా, తదితర అంశాలపై సమ్మె చేస్తున్న వారి న్యాయమైన సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహాయ పడుతున్న అంగన్వాడీలు రోడ్డు మీదకి రావడం సిగ్గుచేటని.. కెసిఆర్ ప్రభుత్వం వారి న్యాయపరమైన సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో నియోజకవర్గ ఇన్చార్జ్ గద్దల నారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షులు సిరికొండ కనకయ్య, బెల్లంపల్లి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు బొల్లు మల్లయ్య, ఎండి హసన్, పెండ్యాల శ్రీనివాస్, ఏ.సదానందం, మేకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు



# జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతులు పంపిణీ

- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

**బెల్లంపల్లి, విశాల భారతి:** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పర్యావరణ పరిరక్షణ కోసం బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద పర్యావరణ పరిరక్షణ కోసం భక్తులకు ఉచితంగా 555 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బెల్లంపల్లి శాసన సభ్యులు దుర్గం చిన్నయ్య పాల్గొని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు అందరు మట్టి గణపతులు పూజించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ జనహిత సేవా సమితి ఆవిర్భావం నుండి ఏడు సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ కోసం దాతల సహకారంతో మట్టి గణపతులు పంపిణీ చేస్తున్నామని.. దాతల సహకారంతో ఆదివారం 555 మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎంపీపీ గోమాస శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, జనహిత సేవా సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి, సహాయ కార్యదర్శులు పంతంగి సంతోష్, పెద్ది వినయ్ కుమార్, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు గోపే స్వామి, సింగతి తిరుమల్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొలువుదీరనున్న గణనాథులు

- శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ఎస్సై జన్ను ఆరోగ్యం ఆదేశం


**సైదాపూర్, విశాల భారతి:** మండల కేంద్రంలో సోమారం వెన్నంపల్లి ఎగ్లాస్పూర్, ఘన్పూర్, రాయికల్, తదితర గ్రామాలల్లో వినాయక మండపాలు ముస్తాబవుతున్నాయి. కొలువుదీరడానికి వినాయక విగ్రహాలు సిద్ధంగా ఉన్నాయి. మండల పరిధిలో సుమారు 200కు పైగా వినాయక మండలపాల ఏర్పాటుకు ఆన్‌లైన్లో అనుమతులు ఇచ్చినట్లు ఎస్ఐ జన్ను ఆరోగ్యం తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ఎస్ఐ ఆరోగ్యం కోరారు.





# భీమ్‌గల్ బస్ డిపోను పునఃప్రారంభించిన ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మంత్రి వేముల

**బాల్కొండ, విశాల భారతి:** భీమ్‌గల్ ప్రాంత ప్రజల చిరకాల కోరికైన భీమ్‌గల్ ఆర్టీసీ బస్ డిపోను ఆదివారం ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పునః ప్రారంభించారు. ఈ సందర్బంగా డిపో బస్సును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆర్టీసి చైర్మన్ బాజీరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. 14 సంవత్సరాల క్రితం మూత పడ్డ బస్ డిపో మళ్లీ ఆర్టీసీ ఇంజనీర్ల కష్టం వల్ల కేవలం రెండు నెలల్లోనే పునః ప్రారంభించుకున్నామని అన్నారు. 22 బస్ లను డిపోకు కేటాయించామని తెలిపారు. మరిన్ని కొత్త బస్ లను కేటాయిస్తామని చెప్పారు. భవిష్యత్ లో భీమ్‌గల్ నుండి తిరుపతి కి కూడా బస్ లను ప్రారంభిస్తాంమని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ నిరంతరం ప్రజల గురించి ఆలోచిస్తారు, గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూసాను. కానీ కేసీఆర్ లాంటి నాయకుడు దేశంలో ఎక్కడ లేరని అన్నారు. అనంతరం మంత్రి వేముల మాట్లాడుతూ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి సహకారంతో బస్ డిపోను పునః ప్రారంభించుకున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బస్ డిపోను మూసివేశారని తెలిపారు. భీమ్‌గల్ మున్సిపల్ లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ ఇలా ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా అంగన్వాడీ టీచర్లకు రూ.13,650 వేతనాలు ఇస్తున్నామని తెలిపారు. ఎప్పటికైనా తెలంగాణ ప్రజలకు సీఎం కేసీఆర్ శ్రీరామరక్ష అని అన్నారు. ప్రజలు వాస్తవాలు గమనించి, పనిచేసే బిఆర్ఎస్ పార్టీకి మరోసారి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

**అడ్డగూడూరు, విశాల భారతి :** జాతీయ సమైక్యతా దినోత్సవ సందర్భంగా ఆదివారం స్థానిక అడ్డగుడూర్ మండల కేంద్రం తహసీల్దార్ ఆఫీస్ లో జెండా ఆవిష్కరణ చేసిన తహసీల్దార్ శేషగిరిరావు.. కార్యక్రమంలో పాల్గొన్న అడ్డగుడూర్ ఎంపీపీ దర్శనాల అంజయ్య, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ జనార్ధన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, బీఆర్ఎస్‌నాయకులు మెట్టు భాస్కర్ రెడ్డి, యువ నాయకులు మందుల కిరణ్ బాలెంల నరేందర్, మహేష్‌నాయకులు గజ్జెలి రవి బాలెంల అయోధ్య,బాలెంల సురేష్,పోలేపాక అబ్బులు, వరిగడ్డి లోకేష్,నీలం నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ ఆఫీస్ లో స్వచ్ఛ సేవలో పాల్గొన్న స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, ఎంపీడీఓ చంద్రమౌళి అడ్డగుదూర్ కార్యదర్శి కృష్ణ ,ఏపీఎం అనిత,యాదగిరి గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళ అధ్యక్షురాలు, మహిళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.. అనంతరం మట్టి వినాయకులు ప్రారంభించి అందరికీఅందజేశారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి

**కోదాడ, విశాల భారతి:** కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పలు కార్యక్రమలకు మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే వెనేపల్లి చందర రావు, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, మునగాల మండల నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మ స్వయంభుగా, ప్రపంచ సృష్టికర్తగా పరిగణించబడ్డాడు. ప్రపంచంలో మొట్టమొదటి చేతివృత్తి దారుడైన విశ్వకర్మ నేటి సమాజానికి ఆదర్శమని ఏ యంత్ర సామాగ్రి లేని



సమయంలోనే తను చేతితో ఎన్నో అద్భుతమైన శిల్పాలు చెక్కారని అన్నారు.



## తెలంగాణ విమోచన దినం సందర్భంగా నిజాంపేట్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన సంగప్ప

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట మండలంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఒక వర్గం ఓట్ల కోసం తెలంగాణ చరిత్రని కెసిఆర్ వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాడని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప మండిపడ్డారు. ఓవైసీకి భయపడి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని, తెలంగాణ సమైక్యత దినోత్సవంగా మాట మార్చిన ఊసరవెల్లి కేసీఆర్ అని ఆయన విమర్శించారు. తెలంగాణ విమోచన పోరాటాన్ని ఇన్నాళ్లు దాచిపెట్టి కాంగ్రెస్ తీరని ద్రోహం చేసిందని, ఇప్పుడు ఓట్ల కోసం కేసీఆర్ ఆడుతున్న నీచ రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, నిజాంపేట్ బిజెపి మండల అధ్యక్షుడు కాశీనాథ్, సీనియర్ నాయకులు సాయిరాం, రాజు గౌడ్, పుట్టి సాయి, కిట్టు, సుధాకర్ రెడ్డి, విఠల్ ముదిరాజ్, మహిపాల్, శివ సగ్గపు విజయ్ కుమార్, మోహన్, సుధాకర్ రెడ్డి BJYM సతీష్, వెంకట్ రెడ్డి, సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు.



## అనుచరులను కంట్రోల్ చేయలేని వాళ్లు ప్రజలనేం ఉద్ధరిస్తారు..

- జర్నలిస్టుపై దాడిని ఖండించిన పినపాక బీఎస్పీ ఇన్‌చార్జి అల్లెం కోటి
- ఎమ్మెల్యే రేగా నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్

**బూర్గంపాడు, విశాల భారతి :** పినపాక నియోజకవర్గం లో మణుగూరు మండలంలో బి ఆర్ ఎస్ బైక్ ర్యాలీ కవరేజ్ కోసం వెళ్ళిన బిగ్ టీవీ ఛానల్ రిపోర్టర్ ప్రసాద్ పై అంబేద్కర్ సాక్షిగా వందలాది మంది ప్రజలు చూస్తుండగా పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పెంచి పోషించిన గుండాలు ఆయన అండదండలతో తెలంగాణ ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఎంతవరకు కల్పించింది అని ప్రశ్నించినందుకు అంబేద్కర్ సెంటర్ లో స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో విచక్షణ కోల్పోన ఎమ్మెల్యే అనుచరులు, మీడియా మిత్రులపై దాడి చేయడం సిగ్గుచేటని నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని ఆదివారం నాడు సారపాక చౌరస్తాలో బిఎస్పి నాయకులు రాస్తారోకో నిర్వహించారు. అన్ని రకాలుగా పినపాక నియోజకవర్గాన్ని దోచుకొని దాచుకున్న ఏకైక నాయకుడు స్థానిక ఎమ్మెల్యే అని మండిపడ్డారు. ఇది ఇప్పుడు కొత్త ఏమి కాదని గతంలో కూడా జానంపేటకు సంబంధించి విలేకరి మిత్రుడు సలుగు బిక్షపతి విషయంలో కావచ్చు, పినపాక రిపోర్టర్ పై ఎస్సీ ఎస్టీ కేసులు కావచ్చు, సారపాక క్రాస్ రోడ్ లో జరిగిన ఇసుక మాఫియా మీడియా మిత్రులు మరణాలు కావచ్చు ప్రతి దాని వెనుక స్థానిక ఎమ్మెల్యే హస్తం ఉందని అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు . ప్రశ్నించే వారిపై పీడి యాక్ట్, ఒక్కటేమిటి చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యే అధికారం శాశ్వతం కాదని, ప్రజలన్నీ గమనిస్తున్నారని మూట సర్దుకొని పోయే సమయం దగ్గరకు వచ్చిందని హితవుపలికారు. పత్రిక విలేకరిపై దాడి చేసిన నిందితుడు సంఘటన జరిగిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే సోషల్ మీడియా వేదికగా బహిరంగ సవాల్ విసిరిండని వేటాడుతా వెంటాడుతాం అంటున్నాడని పోలీసులు వెంటనే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం నాన్ బేయిలబుల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలా అయితే సామాన్యులకు రక్షణ ఎక్కడా అని ప్రశ్నించారు.? ఈ కార్యక్రమంలో పాల్గొన్న బహుజన సమాజ్ పార్టీ నాయకులు జిల్లా ఇన్చార్జి నల్లగట్ల రఘు, జిల్లా అధ్యక్షుడు ఇర్పా రవికుమార్ ఉపాధ్యక్షులు కెవి రమణ , ప్రధాన కార్యదర్శి గాడిద దామోదర్, నియోజకవర్గ ఇన్చార్జి అలెం కోటి , నారపోగు శ్రీనివాసరావు, సోడే వీరస్వామి, జబ్బా కృష్ణ , మీడియా ఇంచార్జి పుడుతూరి రవీంద్ర ప్రసాద్, కొప్పుల రాంబాబు, యాసం సిద్ధార్థ పూలే, గోడేటి వెంకటేశ్వర్లు, ఎస్ కే సలీం, కంచర్ల సింహాద్రి, పూనెమ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## విజయభేరి సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**శాలిగౌరారం, విశాలభారతి :** శాలిగౌరారం మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ విజయభేరి బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బయలుదేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ మాట్లాడుతూ విజయభేరి బహిరంగ సభతో తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడుతుందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ఎస్యుఐ నాయకులు తదితరులు సభకు బయలుదేరిన వారిలో ఉన్నారు.

## గాంధీ చౌక్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన పిసిసి ఉపాధ్యక్షులు సురేష్ కుమార్ శెట్కర్



నారాయణఖేడ్, విశాల భారతి:నారాయణఖేడ్ లోని పోలీస్ స్టేషన్ ముందు గాంధీచౌక్ వద్ద పీసీసీ ఉపాధ్యక్షుడు సురేష్ కుమార్ శేట్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆ మేరకు ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ రాష్ట్రం అణచివేత, బానిసత్వం నుంచి విముక్తి పొంది.. నెహ్రూ, పటేల్ చొరవతో భారత యూనియన్ లో విలీనమై సెప్టెంబర్ 17న స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రజలు పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి, సాయిలు పటేల్, సాయిలు. రామారావు, bs విరశెట్టి, శివాజీ పటేల్, సర్దార్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## కాన్వాయ్ అడ్డుకుంటే అభివృద్ధి జరుగుతుందా?

- అభివృద్ధిని ఓర్వలేకనే బీజేపీ నాయకులు బంద్ లు, అడ్డంకులు



**ఆమనగల్లు, విశాల భారతి:** పాలమూరు రంగారెడ్డి పంప్ హౌస్ ప్రారంభోత్సవానికి వెళ్తున్న సీఎం కేసీఆర్ కాన్వాయ్ ని గురువారం ఆమనగల్లులో బీజేపీ కార్యకర్తలు అడ్డుకునే యత్నం చేశారని, యత్నం చేసి ఏం సాధించారని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాన్వాయ్ ను అడ్డుకుంటే అభివృద్ధి జరుగుతుందా? అని వారు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి, బీజేవైఎం నాయకులు అభివృద్ధినీ ఓర్వలేకనే కేసీఆర్ కాన్వాయ్ ని అడ్డుకున్నారని, బిజెపి పాలిత రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందన్నారు. అభివృద్ధికి సహకరించాలి కానీ అభివృద్ధి చేస్తుంటే అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభానికి మంత్రులు రాకతో బిజెపి నాయకులు బందుకు పిలుపునిచ్చారని, కాలేజీ నిర్మాణం అడ్డుకోవడమే కాక, 37 కోట్లతో ఆమనగల్లు డెవలప్మెంట్ నిధులు ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ సహకారంతో తీసుకొని వస్తే దానిని సహించలేక పోతున్నరన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్, ఎంపీటీసీలు కుమార్, సరిత పంతు నాయక్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్, సయ్యద్ ఖలీల్ , పార్టీ యూత్ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులు భాస్కర్, మార్కెట్ డైరెక్టర్స్ రమేష్ నాయక్, నర్సింహా, లాయక్ ఖలీల్, పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్, సతీష్, భీమయ్య, ఆనంద్, జంతుక అల్లాజీ, కిరణ్, పర్వతాలు, శేఖర్, దేవేందర్, శివ, యాదగిరి, లాలయ, గణేష్, సంతోష్, రాజు, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## హలో మాల చలో ఢిల్లి కరపత్రాలు విడుదల చేసిన నాయకులు

- దళిత రత్న కాసర్ల యాదగిరి మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**బెల్లంపల్లి, విశాల భారతి**:ఈనెల 20, 21 తేదీలలో ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా హలో మాల చలో ఢిల్లీ పేరిట జంతర్ మంతర్ లో వేలాది మంది మాలలతో జరుగు నిరసన దీక్ష కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ మాలలు, అనుబంధ సంఘాలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దళిత రత్న కసార్ల యాదగిరి పిలుపునిచ్చారు. దేశంలో కాలం చెల్లిన వర్గీకరణను మళ్లీ తెరపైకి తెచ్చి మాల మాదిగలను విడగొట్టే ప్రయత్నం అగ్రవర్ణ రాజకీయ పార్టీలన్నీ మూకుమ్మడిగా చేస్తున్నాయని అన్నారు. దళితులము అనైక్యతకు గురవుతున్నామని విడిపోతే పడిపోతాం కాబట్టి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశించిన రాజ్యాధికారం వైపు కలిసి ప్రయాణం చేయాల్సిన అవసరం ఈ సమయమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షుడు గుర్రం ప్రదీప్, జిల్లా అధ్యక్షురాలు దాసరి జయ, నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల శ్రీనివాస్, నియోజకవర్గ అధ్యక్షురాలు లింగాల అమృత, పట్టణ ప్రధాన కార్యదర్శి చీటీ పోశం, కార్యదర్శి కంది రవి, గుండె తిరుపతి, చిట్టి రాకేష్, బొంతల శ్రీనివాస్, పులి ప్రసాద్,ముల్కాల సాయి, గుండరాధ, మొగిలి, జక్కవ్వ, లింగాల కిషోర్, కిరణ్, జ్యోతి, చీటీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




## వెట్టి చాకిరి నుంచి ప్రజలను విముక్తి చేసింది ఎర్రజెండానే

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున

**విశాల భారతి, నల్గొండ :** నాటి నైజం రాజరిక పాలనలో భూస్వాములు, జమిందారులు,దేశ్ ముఖ్ ఆగడాలను ఎదిరించి వెట్టి చాకిరి నుండి ప్రజల్ని విముక్తి చేసింది ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. శనివారం రాత్రి పొద్దుపోయాక అప్పాజీపేట గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఎరబోతు రామిరెడ్డి గారి స్తూపానికి నివాళులర్పించి డప్పుల దరువులతో ప్రదర్శన నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందని ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన నాలుగువేల మంది అమరుల త్యాగాలు వృధా కాలేదని దోపిడీదారులు దుర్మార్గులు ప్రజలను హింసించిన నైజాం దేశముకులు జాకీర్దారులు తోకముడిశారని అన్నారు. కామ్రేడ్ ఎర్రబోతు రామిరెడ్డి నంద్యాల శ్రీనివాస్ రెడ్డి రఘుపతి లాంటి 16 సంవత్సరాల యువకులకు ఉరిశిక్ష పడిందని ప్రపంచ యువజన ఉత్సవాల యువకుల ప్రదర్శనతో ప్రజల ధిఖార స్వరంతో ఉరిశిక్షలను కారాగర శిక్షగా మార్చిన పరిస్థితులు ఆనాడు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పార్టీ మండల కార్యదర్శి నలుపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు పోలే సత్యానారాయణ కుడతాలా బుపాలు కట్టా అంజయ్య పందుల బిక్షం పోలే ఎల్లయ్య, పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రధాని మోడీ ఫ్లెక్సీ చించివేతపై బిజెపి అధికార ప్రతినిధి సంగప్ప ఆగ్రహం

నారాయణఖేడ్, విశాల భారతి:సంగారెడ్డి జిల్లా నాగిల్గిద్ద మండలం కరస్ గుత్తిలో ప్రధాని మోడీ ఫ్లెక్సీ చించడంపై ఉద్రిక్తత నెలకొంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రాష్ట్రమంతా కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అందులో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గం కరస్ గుత్తిలో ఏర్పాటు చేసిన ప్రధాని మోడీ ఫ్లెక్సీని గుర్తు తెలియని దుండగులు చించేశారు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప కార్యకర్తలతో వెళ్లి బీదర్ నారాయణఖేడ్ హైవేపై బైఠాయించారు. దాదాపు గంట సేపు సాగిన ఈ రాస్తారోకోతో రెండు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. బిజెపి నాయకులు మళ్ళీ అదే స్థలంలో ఇంకో ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ రాస్తా రోకోలో బిజెపి నాయకులు రజినీకాంత్, సాయిరాం, నగేష్ యాదవ్, సంగారెడ్డి, సంజుపాటిల్, రామకృష్ణ, నాగ్ నాథ్, సిద్దయ్య స్వామి, దిగంబర్ పటేల్, సునీల్ పటేల్, మల్లప్ప, శ్రీనివాసరావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.




## మహా జయభేరి సభకు భారీగా బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి, విశాల భారతి :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నుండి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు మహా జయభేరి మహా సభకు ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏమ్మెల్యే అభ్యర్థి నాతరి స్వామి ఆధ్వర్యంలో బయలుదేరారు. ఈ సందర్భంగా నాతరి స్వామి మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, పి సి సి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అధ్యక్షతన తుక్కుగూడ మహేశ్వరం నియోజకవర్గం రంగా రెడ్డి జిల్లా నందు జరుగు మహా జయబేరి సభకు ఉమ్మడి జిల్లా మాజీ శాసన మండలి సభ్యులు ఏ ఐ సి సి మెంబెర్ తెలంగాణ స్ట్రాటాజీ కమిటీ చైర్మన్ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అధ్యక్షతన బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నాతారీ స్వామి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ముహమ్మద్ ఆఫ్జాల్, కొమ్ము రాజన్న, బెల్లంపల్లి మండల అధ్యక్షులు బాకం మల్లేష్, మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కటకం సతీష్ , మాజీ ఎంపిటిసి వెంకట లక్ష్మి, నేన్నల్ మండలం యువజన మండలం అధ్యక్షులు లౌద్య రమేష్, డి సి సి మెంబర్ గట్టు బానేష్, ఓబీసీ కన్నెపల్లి మండల అధ్యక్షులు బసికం శ్రీనివాస్, నాయకులు ఆడెపు మహేష్, ముహమ్మద్ ఖలీల్, సాగర్ల రాజాం, దుడెం మహేష్, బండి రాజేశం కనుకుంట్ల రాజేష్, కృష్ణపల్లి మనోహర్, జంగపల్లి శ్రీనివాస్, జూపల్లి రాజకుమార్, జోగులా మనోహర్, షైక్ అజ్గారు, వెలుషోజు శ్రీనివాస్, చిలుముల వెంకట స్వామి దాదాపు 500 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు న్ ఎస్ యూ ఐ విద్యార్థి నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ జయభేరి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాతరి స్వామి మాట్లాడుతూ ఈ సారి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటాన్ని ప్రజలు అందరు కోరుకుంటున్నారు అని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బారి మెజార్టీతో గెలిపించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షమే అని తెలిపారు.

## ప్రభుత్వం ఉపాధి కల్పించాలి

- ఆత్మహత్య యత్న బాధితుని వేడుకోలు
- తెలిసి తెలియక చేసిన తప్పుతో భాద పడుతున్న బాబురావు



**శామీర్ పేట్, విశాలభారతి:** ప్రేమలో విఫలం అయ్యానని తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని పోతాయిపల్లి గ్రామంలో నివసించే నల్ల బాబురావు 2011లో ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. పలితంగా శరీరం మొత్తం కాలి మెడ నరాలు, చర్మం మొత్తం కాలిపోవడంతో చేతులు దానితోపాటు మెడలు సహకరించడం లేదు.దీంతో ఎలాంటి పని దొరకక కుటుంబ భారం భరించలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఎద్దైనా ఉపాధి కల్పించాలని ప్రభుత్వ అధికారుల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ ఎన్నో సంవత్సరాలుగా తిరుగుతున్న కూడా ఎవరు కూడా పట్టించుకోవడం లేదని కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ కుటుంబానికి ఉపాధి కల్పించాలని పేర్కొన్నారు.




## అమరుల పోరాట ఫలితమే సమైక్యతా దినోత్సవం

**చిట్యాల, విశాలభారతి: అమరుల:** పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర సమైక్యతా దినోత్సవాలు అని కాటం వెంకటేష్ అన్నారు.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ మలిదశ ఉద్యమకారులు కాటం వెంకటేశం నాయకత్వంలో గుండ్రాంపల్లి లో అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ విముక్తి కోసం సాయుధ పోరాటంలో ఈ మండలానికి చెందిన అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారు వారికి ప్రత్యేక తెలంగాణ వందనాలు తెలియజేస్తున్నామని వెంకటేశం అన్నారు. ఈ కార్యక్రమంలో అద్దెల లింగారెడ్డి గోలి గణేష్ రాపోలు పరమేష్ గోలి మహేష్ గోపగోని లింగస్వామి ఆవుల సుందర్ గోపగోని అంజి నమ్ముల కృష్ణ కొసనం అశోక్ గుంటూజి యాదగిరి నాయకులు పాల్గొన్నారు



## మాజీ సీఎం చంద్రబాబు అరెస్టు అక్రమం

**ఆమనగల్లు, విశాల భారతి:**మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు అక్రమమని కల్వకుర్తి నియోజకవర్గం కో ఆర్డినేటర్ యాదిలాల్ అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ ఆదివారం కడ్తాల్ మండలం అయ్యాసాగర్ క్షేత్రంలోని వీరబద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదిలాల్ మాట్లాడుతూ.. చంద్రబాబు అరెస్టు విషయంలో కేంద్ర ప్రభుత్వము జోక్యం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ కోశాధికారి నరసింహ, రాష్ట్ర నాయకులు పంచాక్షరి, శ్రీనాథ్, సీనియర్ నాయకులు మల్లయ్య, మహేందర్, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## 'విప్లవాల ఆస్తివమ్మా ఐలమ్మ' ఫుల్ సాంగ్ రిలీజ్

- విడుదల చేసిన చాకలి ఐలమ్మ ముని మనుమరాలు ఆశ్రీత
- యువత ఐలమ్మ దారిలో నడవాలని నాగిళ్ల శంకర్ పిలుపు



**చండూర్/పాలకుర్తి, విశాల భారతి:** తెలంగాణ వీరనారి, బహుజన చైతన్య దివిటీ, మహిళా పోరాట ప్రతీక చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని.. చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ల శంకర్ ఆధ్వర్యంలో రూపొందించిన 'విప్లవాల ఆస్తివమ్మా' ఫుల్ సాంగ్ ను ఆదివారం పాలకుర్తిలో విడుదల చేశారు. శంకర్‌తో పాటు సంఘం నాయకులు, ఐలమ్మ కుటుంబ సభ్యులు ముందుగా పాలకుర్తి చౌరస్తాలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం చాకలి ఐలమ్మ సంఘం కన్వీనర్ కొలుకులపల్లి రాధిక సీడీ అందించగా... ఐలమ్మ ముని మనుమరాలు ఆశ్రీత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐలమ్మ సంఘం చైర్మన్ నాగిళ్ల శంకర్‌మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేస్తూ భవిష్యత్ తరాలని ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ పాట ఉంటుందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగంగా పాలకుర్తి లో ఐలమ్మ విసునూర్ దేశముఖ్ ల ఆగడాలపై తిరగబడి దొరల గడీలను కూల్చివేసిందన్నారు. అలా దొరలు ఆక్రమించుకున్న పదివేల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన ధైర్యశాలి అన్నారు. భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసిందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తి నందుకొని ఆమె ఆశయాల సాధనకు 'ఐదారి'లో అడుగులు వేద్దామని శంకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ సంఘం కన్వీనర్ కొలకులపల్లి రాధిక, కోఆర్డినేటర్స్ ఐతరాజు లక్ష్మణ్, పగిళ్ల సందీప్, చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల రామచంద్రయ్య చిట్యాల యాకయ్య,మంజుల, ఆండాలు,సంపత్,సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

- ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వరరావు

**మునగాల, విశాల భారతి:**సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే అని ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వక్కవంతుల కోటేశ్వారావు అన్నారు. సీపీఐ ఎంఎల్‌న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో పార్టీ గ్రామ కార్యదర్శి డి. రవి అధ్యక్షతన జరిగిన సెప్టెంబర్17 విద్రోహ దినం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణలో 10లక్షల ఎకరాల భూమిని పంచి 3వేల గ్రామాలలో గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసుకొని నిజాం ప్రభుత్వంలోని రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడుతూ జమిందార్, భూస్వామ్య ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటామే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. నెహ్రూ సైన్యాలు సెప్టెంబర్ 13న తెలంగాణకు వచ్చి 17న నిజాం రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నారు. కానీ 1951 వరకు నెహ్రూ సైన్యాలు తెలంగాణలో ఉండే కమ్యూనిస్టులను ఊచకోత కోశారు. భూస్వాములకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడింది. ప్రజలు స్వాధీనం చేసుకున్న భూములు తిరిగి భూస్వాములకు అప్పగించిందని అన్నారు. కమ్యూనిస్టుల వెంట ప్రజలు ఉన్నారనే అక్కసుతో దాడులు చేశారు. తెలంగాణ కమ్యూనిస్టుల ఆధీనంలోకి వెళుతుందనే కుట్రతోనే కమ్యూనిస్టులను ఊచకోత కోసారు. కాబట్టి సెప్టెంబర్ 17 ముమ్మాటికి విద్రోహదినమే అన్నారు. విద్రోహ దినంగానే గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, అరుణోదయ జిల్లా కార్యదర్శి ఉదయగిరి, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి రవి, మాజీ సర్పంచ్ వక్కవంతుల ప్రభాకర్ రావు, కొక్కిరేణి, తిమ్మారెడ్డి గూడెం సీపీఐ(ఎం ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు డి సైదులు, బాలయ్య, వై సైదులు, బ్రహ్మం, తమ్మిశేటి వెంకన్న, వెంకట నర్సు, మల్లారెడ్డి, తిరపయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



## 'నిజాం పాలనను తలపిస్తున్న కేసీఆర్ పాలన'

**కోదాడ, విశాల భారతి:**నాటి నిజాం పాలన తలపిస్తున్న నేటి కేసీఆర్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని కోదాడ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో జాతీయ జెండా, పార్టీ జెండాను పట్టణ అధ్యక్షులు జనపనేని కృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల త్యాగానికి చిహ్నముగా తెలంగాణ ఏర్పడిందని నిజాం నిరంకుశ పాలన వలన అనేక మంది ప్రాణాలు కోల్పోయి రజాకారుల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని ఎంతోమంది ప్రాణాలను త్యాగం చేశారని వారందరి ఆశయాలకు త్యాగాలకు గుర్తుగా సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంను జరుపుకుంటున్నామని తెలిపారు. నాడు వారు త్యాగం చేయబట్టే ఈరోజు మనం అనుభవిస్తున్నామని అన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నంబూరు సూర్యం మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజల నుండి విముక్తి త్వరలోనే కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వేమూరి సురేష్, చింతల కొండల్, వనపర్తి నాగేశ్వరరావు, ఉపేందర్, సైదులు, టేకుమట్ల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల త్యాగం మరువలేనిది

**చిట్యాల, విశాల భారతి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల త్యాగం మరువలేనిదని, తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ అన్నారు. ఆదివారం రోజు చిట్యాల పట్టణంలోని బాల నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంజయ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి పిలుపుమేరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేకమంది తెలంగాణ ఉద్యమకారులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చేసిన త్యాగం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు.ఉద్యమ సమయంలో కేసులపాలై జైలు జీవితం గడిపిన అనేకమంది ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవుల్లో, పార్టీ పదవులల్లో, సంక్షేమ పథకాలలో అవకాశం ఇవ్వాలని మేము చేసిన డిమాండ్ కు ప్రభుత్వ పెద్దలు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటానని ప్రాధాన్యత ఇస్తానని కంటికి రెప్పలా కాపాడుకుంటారని చెప్పారని అన్నారు. ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమకారులను తాను కలిసి స్వయంగా మాట్లాడుతారని తెలిపారు. త్వరలోనే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడతామని ఉద్యమకారులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానించాలని ఈరోజు సమావేశంలో తీర్మానించామని అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోల్లోజు శ్రీనివాస్, జోగు అశోక్, మేడి రవీందర్, గోపగోని నరసింహ గౌడ్, బండారు శంకరయ్య, కూనూరు శంకర్ గౌడ్, వెల్దుర్తి రాజు, చికిలంమెట్ల మెహర్ బాబు, ఎస్.కె జమాల్, జోగు లింగస్వామి, పాలకురి అనంతయ్య గౌడ్,గట్టోజు హరిబాబు,ఓర్సు వెంకటేశ్వర్లు, బొంబాయి నరసింహ, ఉయ్యాల వెంకన్న, బింగి లింగస్వామి, గుంటోజు శ్రవణ్ చారి, కే. కృష్ణా తో పాటు పలువురు తెలంగాణ ఉద్యమ కారులు పాల్గొన్నారు.



## శాంతియుత వాతావరణంలో గణేశ్ వేడుకలు నిర్వహించండి

- గణేశ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో పోలీసుల సమావేశం

**తిరుమలాయపాలెం, విశాల భారతి:** తిరుమలాయపాలెం మండలంలోని 40 గ్రామపంచాయతీలో రేపటినుండి ఏర్పాటు చేసే గణేష్ మండపాల వద్ద శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించి. నిమజ్జనం చేయాలని తిరుమలాయపాలెం ఎస్సై వరాల శ్రీనివాస్, మండపాల నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో పెట్టె వినాయక విగ్రహాలకు 1,జిపి పర్మిషన్, 2,పోలీస్ శాఖ, పర్మిషన్ 3,విద్యుత్ శాఖ పర్మిషన్, తీసుకోవాలని తెలిపారు. 4,డీజేలకు అనుమతి లేదని తెలిపారు. 5,నిమజ్జన సమయంలో డీజేఏలు పెట్టరాదు అన్నారు. 6,అశ్లీల నృత్యాలు, అశ్లీల పాటలను మండపాల వద్ద చేపట్ట రాదన్నారు. ఆయా గ్రామాల్లోని చెరువుల్లో శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయాలని శాంతి భద్రతల కాపాడాలని ఎటువంటి అల్లర్లు సృష్టించవద్దని విగ్రహ కమిటీ నిర్వాహకులకు సూచించారు.



## భవన నిర్మాణ కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వం వరం

**తుంగతుర్తి, విశాల భారతి:** తుంగతుర్తి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్య కారణం చేత ఎస్.కె బిబిష అనే కార్మికురాలు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుండి 1,30,000 రూపాయలను అతి త్వరలో గౌరవ ఎమ్మెల్యే డా గాదరి కిశోర్ కుమార్ సహకారంతో అందజేస్తామని హామీ ఇచ్చి ఇన్సూరెన్స్ పత్రాలను నామిని ఎస్ కే .లాలుకు అందజేసిన బి.ఆర్.ఎస్.కెవి నియోజకవర్గం బాద్యులు గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్కెవి నాయకులు కూరపాటి సోమేష్, కొమ్ము జనార్ధన్ బొంకురి శ్రీను,మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి ఫజియుద్దీన్,చిత్తలూరి రాజీవ్ పోలేపాక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాలో ఉత్తమ పంచాయతీగా శ్రీరంగపురం

**నడిగూడెం, విశాల భారతి :**కేంద్ర ప్రభుత్వం అందించే స్వచ్ సర్వేక్షణ గ్రామీణ్ 2023 అవార్డులో భాగంగా సూర్యాపేట జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీ గా మండలం లోని శ్రీరంగ పురం గ్రామం ఎన్నిక కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంకట్రావు, మండలం ఎంపీడీవో ఎర్రయ్య సమక్షంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జిల్లా చైర్పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ చేతుల మీదుగా శ్రీరంగ పురం గ్రామ సర్పంచ్ లంజపల్లి నాగేశ్వరరావు, గ్రామ పంచాయతీ సెక్రటరీ ప్రత్యూష లు అవార్డు లు అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ అవార్డు అందుకోవడం తో మాకు ఇంకా బాధ్యతలు పెరిగాయని, రాబోయే రోజులలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి శక్తీ వంచన లేకుండా కృషి చేస్తామని వారు అన్నారు. గ్రామానికి అవార్డు రావడానికి కృషి చేసిన గ్రామ పంచాయతీ పాలక వర్గానికి, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



## కొనసాగుతున్న అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె

**బాల్కొండ, విశాల భారతి:**తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె కొనసాగుతున్నది. భీమ్‌గల్ అంగన్వాడీ ఉద్యోగ సంఘం ప్రతినిధులు ప్రమీల, గంగలక్ష్మీ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగింది. బతుకమ్మ ఆడుతూ సమ్మెలో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగుల ప్రతినిధులు లక్ష్మీ, హంస, ప్రభావతి, సువర్ణ, అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



## విజయభేరి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**సైదాపూర్, విశాల భారతి**:కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుక్కుగూడలో జరుగుతున్న విజయభేరి సభకు మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు పలువాహనాలలో తరలి వెళ్లారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ బహిరంగ సభలో పాల్గొనుటకు, కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని పార్టీ నాయకులు ఇచ్చిన పిలుపు నందుకొని తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో సింగల్ విండో మాజీ అధ్యక్షులు సారాబుడ్ల రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిట్టపల్లి కిష్టయ్య, మారుపాక తిరుపతి, మొలుగురి రవి రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## సీఎం కాన్వాయ్ ను అడ్డుకోబోయిన బీజేవైఎం నాయకులకు రిమాండ్



**ఆమనగల్లు, విశాల భారతి:**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పంపు హౌస్ ప్రారంభోత్సవానికి రోడ్డు మార్గాన బయలుదేరిన సీఎం కాన్వాయ్ ని అడ్డుకోబోయిన బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆమనగల్లు ఎస్ఐ బలరాం పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై సీఎం కాన్వాయ్ ని అడ్డుకోబోయి, విధి నిర్వహణలో ఉన్న మహిళా కానిస్టేబుల పట్ల దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించిన 4గురు బీజేవైఎం నాయకులు ప్రభాకర్, బాలకృష్ణ, శ్రీకాంత్, శ్రీహరిలను అరెస్ట్ చేసి కోర్ట్ ఆదేశాల మేరకు రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన, విఐపి కాన్వయిలను అడ్డుకునే ప్రయత్నం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**బాల్కొండ, విశాల భారతి:** బాల్కొండ నియోజకవర్గం భీమ్‌గల్ మండల కేంద్రంలో స్వర్ణకార వ్యాపార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంపై ఉంచి, శ్రీ లక్ష్మీ నరసింహుని ఆలయ తోరణం నుండి విశ్వకర్మ గుట్ట వరకు ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపులో స్వర్ణకార వ్యాపార సంఘం సభ్యులు నృత్యాలు చేశారు. ఊరేగింపు అనంతరం విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ, స్వర్ణకార వ్యాపార సంఘం ప్రతినిధులు మంచిర్యాల రమేష్, శ్రీపాద గోపి, సుంకం నర్సయ్య, చిలివేరి శ్రీనివాస్, అమర్ వాజీ నరేందర్, మంచిర్యాల రవీందర్, శ్యామ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

-దంతాలపల్లి ఎస్సై రమేశ్ బాబు



**మహబూబాబాద్/ దంతాలపల్లి, విశాల భారతి:** మండలం లోని 18 తేదీ నుండి జరుగనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలని దంతాలపల్లి ఎస్సై సి హెచ్ రమేష్ బాబు అన్నారు వివిధ గ్రామాల గణపతి ఉత్సవ కమిటీలు వివిధ, మతాల సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి అవగాహన కల్పించారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉత్సవ కమిటీలు అన్ని రకాల అనుమతులు తీసుకోవలని అన్నారు,డి జె కు అనుమతి లేదని అన్నారు,ఇతర మతాల వారుకుడా మత సమరస్యంగా మేదులుకోవాలని అన్నారు ఎలాంటి గోడవలు జరుగా కుండా గ్రామల్లో ప్రశాంత వాతావరణం లో ఉత్సవాలు జరుపుకోవాలని తెలియజేసారు చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు, యువకులు పలుజాగ్రత్తలు పాటించాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య,భగ్గు,యకన్న తదితరులు వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.



# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్

యంగ్ టాలెంటెడ్ హీరో నవీన్ పొలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి జంటగా నటించి రీసెంట్ గా పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల ముందుకొచ్చింది క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. ఈ సినిమా రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యూఎస్ లోనూ మంచి వసూళ్లు సాధిస్తోంది. ఈ మూవీకి ఆడియెన్స్ తో పాటు సెలబ్రిటీల అప్రిషియేషన్స్ దక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ హైదరాబాద్ లో శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో దర్శకులు మారుతి, నాగ్ అశ్విన్, అనుదీప్ కేవీ, నందినీ రెడ్డి, బుచ్చిబాబు, మేర్లపాక గాంధీ, ప్రొడ్యూసర్స్ అభిషేక్ అగర్వాల్, ఎస్కేఎన్ తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మేర్లపాక గాంధీ మాట్లాడుతూ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాలో ఎమోషన్, ఎంటర్ టైన్ మెంట్ ఆకట్టుకుంది. నవీన్, అనుష్క నటనతో ఇంప్రెస్ చేశారు. కొన్ని సినిమాల్లో మరో హీరోను ఊహించుకోవచ్చు కానీ నవీన్ చేసిన మూడు సినిమాలు ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, జాతి రత్నాలు, మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టిలో మిమ్మల్ని తప్ప మరో హీరోను ఊహించుకోలేం. డైరెక్టర్ మహేశ్ బాబుకు నా అప్రిషియేషన్స్ చెబుతున్నా. సినిమాను మనసుకు హత్తుకునేలా రూపొందించాడు. యూవీ ప్రొడ్యూసర్స్ తో పాటు మిగతా టీమ్ అందరికీ నా శుభాకాంక్షలు. అన్నారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ 2012లో చిన్న క్యారెక్టర్ తో ఇండస్ట్రీకి వచ్చిన నవీన్ ఇవాళ స్టార్ హీరో అయ్యాడు. దీని వెనక అతను పడిన ఎంతో శ్రమ ఉంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ ఆఫ్ ది ఇయర్ గా కావడం సంతోషంగా ఉంది. యూవీ సంస్థ ప్యాషనేట్ సినిమా మేకింగ్ కు ల్యాండ్ మార్క్ అని చెప్పొచ్చు. యూవీలో నెక్ట్ వచ్చే మూవీస్ కూడా బిగ్ హిట్ అవ్వాలి. అన్నారు. హీరో నవీన్ పోలిశెట్టి మాట్లాడుతూ ఒక మంచి సినిమాను ఎంకరేజ్ చేసేందుకు, కంగ్రాట్స్ చెప్పేందుకు ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్క గెస్ట్ కు థాంక్స్ చెబుతున్నా. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' జర్నీ గురించి చెప్పాలంటే చాలా ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ డిలేస్, మూవీ రిలీజ్ డేట్ పోస్ట్ పోన్ అవడం..ఇలా ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయి. అనేక ఇబ్బందుల మధ్య మాకు ఇంత పెద్ద హిట్ ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు థాంక్స్ చెబుతున్నా. మంచి సినిమా అనే వర్డ్ ఆఫ్ మౌత్ తోనే ఇది సాధ్యమైంది. అనుష్క గారితో కలిసి నటించడం హ్యాపీ ఎక్స్పీరియన్స్. ఇవాళ మా పెయిర్ మధ్య కెమిస్ట్రీ బాగుందని, మంచి లవ్ స్టోరి చూపించారని ప్రశంసలు వస్తున్నాయి. కొత్త పాయింట్ ఎలా యాక్సెప్ట్ చేస్తారో అనుకున్నాం. ఫస్ట్ మేము మా సినిమా చూపించింది మెగాస్టార్ చిరంజీవి గారికి ఆయన మాతో రెండు గంటలు మాట్లాడారు. సినిమా హిట్ అవుతుందని చెప్పారు. ఆయన చెప్పినట్లే రిజల్ట్ వచ్చింది. అలాగే మా సినిమాకు ట్వీట్స్ చేసి సపోర్ట్ చేసిన ప్రభాస్ గారు, మహేశ్ గారు, రవితేజ గారు, రాజమౌళి గారు, సమంత..ఇలా అందరికీ థ్యాంక్స్. చూసిన వాళ్లు మిగతా వాళ్లకు సినిమా బాగుందని చెప్పండి. అన్నారు......

# సైమా అవార్డుల్లో మెరిసిన తార

దక్షిణాది సినీ తారలను ఒక్కచోటుకు చేర్చే సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ -2023 (సైమా అవార్డ్స్ ) వేడుక దుబాయ్ వేదికగా కన్నుల పండువగా సాగుతోంది. తొలి రోజు, నిన్న జరిగిన ఈవెంట్ కి తెలుగు, కన్నడ నటీనటులు హాజరయ్యారు. ఆర్ఆర్ఆర్ లో నటనకు గాను ఉత్తమ నటుడి అవార్డును ఎన్టీఆర్ అందుకున్నారు. ధమాకా మూవీలో మెరిసిన శ్రీలీల ఉత్తమ నటి అవార్డు గెలుచుకున్నారు. ఆర్ఆర్ఆర్ చిత్ర దర్శకధీరుడు రాజమౌళికి ఉత్తమ దర్శకుడు అవార్డు దక్కింది. సీతారామం ఉత్తమ చిత్రం అవార్డును దక్కించుకుంది. కలర్ ఫుల్, ట్రెండీ దుస్తుల్లో తారలు తళుక్కుమన్నారు. తమ ప్రదర్శనల ఆకట్టుకున్నారు. శ్రీలీల, మృణాల్ ఠాకూర్, ప్రణీత సుభాష్ తమ నాట్యంతో మెప్పించారు.





# 'పెదకాపు-1' నుండి జాతర పాట విడుదల

దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల రూరల్ న్యూ ఏజ్ పొలిటికల్ యాక్షనర్ పెదకాపు 1 ఇంటెన్స్ , గ్రిప్పింగ్ ట్రైలర్ తో సినిమాపై అంచనాలని పెంచింది. ఫస్ట్ సింగిల్ రొమాంటిక్ మెలోడీ సంచలనంగా మారింది. మ్యూజికల్ ప్రమోషన్‌లలో భాగంగా మేకర్స్ సెకెండ్ సింగిల్ జాతర పాటని విడుదల చేశారు. మిక్కీ జె మేయర్ స్వరపరిచిన పాట భారీ డ్రమ్ సౌండ్‌లతో సాంప్రదాయం బీట్స్ తో ఆకట్టుకుంది. టెంపుల్ బ్యాక్ డ్రాప్ లో, సాంప్రదాయ దుస్తులలో ఉన్న వ్యక్తులతో జాతర వాతావరణం నిండుగా కనిపించింది. అనురాగ్ కులకర్ణి తన పవర్ ఫుల్ వాయిస్ తో మరింత ఉత్సాహాన్ని నింపాడు. సాయి చరణ్, హైమత్ కోరస్ అదనపు ఎనర్జీ జోడించింది. కళ్యాణచక్రవర్తి త్రిపురనేని అద్భుతమైన సాహిత్యంతో అమ్మవారి పరాక్రమాన్ని వర్ణించారు. రాజు సుందరం మాస్టర్ కొరియోగ్రఫీ విజువల్స్‌కు మరింత అందం జోడించింది. విరాట్ కర్ణ కొన్ని వండర్ ఫుల్ డ్యాన్స్ మూమెంట్స్ చేశాడు. పాటలో ఇంటెన్స్ గా కనిపించాడు. ఈ పాట ఇన్స్టంట్ హిట్, అన్ని జాతర ఉత్సవాల్లో ప్లే అవుతుంది.



# సైమాలో సెల్ఫీ

అంద గత్తెలంతా ఒకే చోట చేరితో ఆ చర్చ ఎలా ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. అందులోనూ బాగా తెలిసిన భామలంతా అంతా గేదర్ అయితే ముచ్చట్లకి సమయమే తెలియదు. దుబాయ్ సైమా అవార్డులు అందుకు మంచి వేదికైనట్లు కనిపిస్తోంది. రెండు రోజుల పాటు జరిగిన వేడుకలకు దక్షిణాది చలన చిత్ర పరిశ్రమ నటీనటులంతా హాజరైన సంగతి తెలిసిందే. హీరోయిన్లంతా ఒక వరుస క్రమంలో.. హీరోలంతా ఒక వరుస క్రమంలో కూర్చుని వేడుకల్ని ఆస్వాదించారు. ఇక అందమైన భామా మణులు రచ్చకైతే తిరుగులేదు. డిజైనర్ దుస్తుల్లో..ఆల్ట్రా మోడ్రన్ దుస్తుల్లో తళుక్కున మెరిసారు. ఆ రెండు రోజులు అందాలన్ని దుబాయ్ లోనే కొలువు దీరాయి. తెలిసిన వాళ్లంతా ఒకర్ని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని సంభాషించుకున్నారు. తెలియని వారంతా షేక్ హ్యాండ్ ఇచ్చి పరిచయం చేసుకున్నారు. కానీ ఈ ముగ్గురు భామలు మాత్రం సెల్ఫీలతో పిచ్చెక్కించారు. అవును శ్రుతిహాసన్..కీర్తి సురేష.. కళ్యాణి ప్రియదర్శి ఒకే వరుసలో కుర్చిని తొంగి తొంగి మరీ సెల్ఫీలు దిగారు. రెండవ రోజు వేడుకల్లో భాగంగా డిజైన్డ్ బ్లాక్ గౌనులో శ్రుతి తళతళలాడింది. అందమంతా తన సొంతమే అనిపించింది. అలాగే కీర్తి సురేష్ స్టైలిష్ బ్లూ ప్యాంట్‌సూట్‌లో బాస్ లేడీగా ముస్తాబైంది. డిఫరెంట్ హెయిర్ స్టైల్ తోనూ ఆకట్టుకుంది. ఇక కళ్యాణి ప్రియదర్శి సిజ్లింగ్ రెడ్ డ్రెస్‌లో కాక పుట్టించింది. ఈ సెల్ఫీకి కారకు రాలు ఆమెనే. శ్రుతిహాసన్..కీర్తిని నా వైపు ఒకసారి చూడంటి అంటూ అమ్మడు స్మార్ట్ ఫోన్ క్లిక్ మనిపించింది. చాలా కాలం తర్వాత కలవడంతో ఉన్నంతసేపు ఆప్యాయంగా ముచ్చటించుకున్నారు. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. ముద్దుగుమ్మలు ముగ్గుర్ని సెల్ఫీలో చూసి అభిమానులు మురిసిపోతున్నారు. ఇక కెరీర్ పరంగా ముగ్గురు వివిధ భాషల్లో సినిమాలు చేస్తోన్న సంగతి తెలిసిందే.



# 'మెగా' టీజర్ గ్రాండ్ గా విడుదల

మిలియన్ల మంది ఫాలోవర్లను కలిగిన పాపులర్ యూట్యూబర్, ఫిలాంత్రోపిస్ట్ హర్ష సాయి పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రంతో బిగ్ స్క్రీన్‌లోకి అడుగుపెడుతున్నారు. హర్ష సాయి స్వయంగా రచన, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని శ్రీ పిక్చర్స్ బ్యానర్‌పై మిత్ర నిర్మించారు. ఈ సినిమాలో మిత్ర హీరోయిన్ గా కూడా నటిస్తున్నారు. కల్వకుంట్ల వంశీధర్‌రావు సమర్పిస్తున్న ఈ చిత్రానికి పడవల బాలచంద్ర సహ నిర్మాత. ఈరోజు చిత్ర యూనిట్ నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్ లో టీజర్ ద్వారా సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. పాన్ ఇండియా స్థాయిలో భారీగా రూపొందుతున్న ఈ చిత్రానికి 'మెగా' అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. లో డాన్ అనేది ట్యాగ్‌లైన్. టీజర్ సినిమా ప్రిమైజ్ ని పరిచయం చేస్తుంది. టీజర్‌లో హర్ష సాయికి కావల్సినంత ఎలివేషన్స్ ఇచ్చారు, దీని ద్వారా పాత్ర పవర్ ని మనం ఊహించవచ్చు. యంగ్ స్టర్ తన అరంగేట్రంలో గొప్ప ముద్ర వేశాడు. హీరోని చంపడానికి ప్రయత్నించే వ్యక్తి గ్రహాంతరవాసిలా కనిపిస్తున్నారు. ఓవరాల్‌గా, టీజర్ కాన్సెప్ట్ , ప్రెజెంటేషన్ మైండ్ బ్లోయింగ్ గా వుంది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో నిర్మాత మిత్ర మాట్లాడుతూ.. కల్వకుంట్ల వంశీధర్ రావు గారు చాలా సపోర్ట్ చేశారు. ఆయన సపోర్ట్ లేకుండా ఇది జరిగేది కాదు. ఆయన ప్రోత్సాహం ఎప్పుడూ వుండాలని కోరుకుంటున్నాను. మీ రియల్ హీరో హర్ష సాయిని రీల్ హీరోగా ప్రెజెంట్ చేయడం శ్రీ పిక్చర్స్ కు దక్కిన అదృష్టం. అతను సినిమాతో మీ మనసుల్ని గెలుచుకోవాలని కోరుకుంటున్నాను'' హీరో, దర్శకుడు హర్ష సాయి మాట్లాడుతూ.. నేను హోటల్ నుంచి ఇక్కడి వస్తున్నప్పుడు ఓ వ్యక్తి టీజర్‌ని లాంచ్‌కు ముందు చూపించగలరా అడిగాడు. టీజర్ చూశాక.. సినిమానే ఎందుకు ఎంచుకున్నావు అన్నారు. విజయవంతమైన సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు అని ఓ వ్యక్తి నాతో చెప్పాడు. ఇది కూడా నిజమే. నేను ఎక్కువ ఇవ్వాలనుకుంటే, ఎక్కువ డబ్బు సంపాయించాలి. నేను సినిమాలు చేయడానికి మరో కారణం యువ ప్రతిభను ప్రోత్సహించడం. టైటిల్, టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. మంచి టెక్నికల్ టీంతో ఈ సినిమా చేస్తున్నాం. కార్తీక్ పళని సినిమాటోగ్రఫీ, అంజి మాస్టర్ ఫైట్స్ అద్భుతంగా వుంటాయి'' అన్నారు.

# అష్టదిగ్బంధనం ఫస్ట్ సింగిల్ లాంచ్



బాబా పి.ఆర్ దర్శకత్వంలో సూర్య భరత్ చంద్ర, విషిక కోట హీరో హీరోయిన్లుగా ఎమ్.కె.ఎ.కె.ఎ ఫిల్మ్ ప్రొడక్షన్స్ పతాకంపై మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మాతగా వ్యవహరిస్తున్న సినిమా "అష్టదిగ్బంధనం" ఎ గేమ్ విత్ క్రైమ్ "అనేది ట్యాగ్ లైన్". సెప్టెంబర్ 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న క్రమంలో సినిమా ప్రమోషన్స్ లో వేగం పెంచింది సినిమా యూనిట్. బాబా పి.ఆర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా ట్రైలర్ ను ఇటీవలే బేబీ డైరెక్టర్ సాయి రాజేష్ లాంచ్ చేశారు. ఇక ఇప్పుడు ఈ సినిమా నుంచి ఐయామ్ విత్ యూ అనే సాంగ్ ను నేషనల్ అవార్డు విన్నింగ్ ఉప్పెన డైరెక్టర్ బుచ్చిబాబు సానా లాంచ్ చేశారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ ''ఇప్పుడే అష్టదిగ్బంధనం సాంగ్ చూశాను, చాలా బాగుంది. చాలా కమర్షియల్ గా ఉంది. హీరో అండ్ హీరోయిన్ చాలా బాగా చేశారు. డైరెక్టర్ ఈ సినిమాను మంచి కమర్షియల్ సినిమాగా తెరకెక్కించారు. ఈ సినిమా హిట్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'' అన్నారు. దర్శకుడు బాబా పి.ఆర్ మాట్లాడుతూ ''మేము రిలీజ్ చేసిన ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు ఉప్పెన, ఆర్సీ 16 సినిమాల డైరెక్టర్ బుచ్చిబాబు గారి చేతుల మీదుగా మా సినిమా ఫస్ట్ సింగిల్ ఐయామ్ విత్ యూ అనే సాంగ్ రిలీజ్ అయింది. ఆయన ట్రైలర్ కూడా చూసి చాలా బాగుందని మెచ్చుకున్నారు. రెస్పాన్స్ కూడాబాగా వస్తోంది. ఇదే విధంగా సెప్టెంబర్ 22న రిలీజ్ అయ్యే మా సినిమా మీకు నచ్చుతుందని, మీ అందరి రెస్పాన్స్ కూడా బాగుంటుందని మేము నమ్మకంగా ఉన్నాము. సెప్టెంబర్ 22న మా సినిమా థియేటర్లో చూసి మమ్మల్ని సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను'' అన్నారు. నిర్మాత మనోజ్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ''ట్రైలర్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. దానికి థాంక్స్. బుచ్చిబాబు గారు ఈరోజు సమయం ఇచ్చి సాంగ్ లాంచ్ చేశారు. ఆయనకు సాంగ్ బాగా నచ్చింది, అందరికీ అలాగే నచ్చుతాయని నమ్మకం ఉంది. సెప్టెంబర్ 22న మా సినిమా థియేటర్లో రిలీజ్ అవుతుంది, మీ అందరికీ ఈ సినిమా వేల్యూ ఫర్ మనీ కనిపిస్తుంది. మీరు అందరూ సినిమా థియేటర్లకు వచ్చి మా లాంటి కొత్త వారిని ఎంకరేజ్ చేయాలి'' అన్నారు.



# తాజా ఫోటో షూట్స్‌తో నిధి అగర్వాల్

టాలీవుడ్ లో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి చిత్రంతో హీరోయిన్ గా అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. తెలుగు లో ఈ అమ్మడు ఆ వెంటనే అఖిల్ కి జోడీగా మిస్టర్ మజ్ను సినిమాలో నటించే అవకాశాన్ని దక్కించుకుంది. మొదటి రెండు సినిమాలు కూడా నిరాశ పర్చడంతో టాలీవుడ్ లో ఈమె కష్టమే అన్నట్లుగా కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. మొదటి రెండు సినిమాలు నిరాశ పరిచినా కూడా పూరి జగన్నాధ్ నుండి ఇస్మార్ట్ శంకర్ సినిమా కోసం పిలుపు దక్కింది. ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యం లో వరుసగా ఈ అమ్మడికి ఆఫర్లు వచ్చాయి. అయితే కరోనా కారణంగా ఇస్మార్ట్ శంకర్ సినిమా సక్సెస్ ను నిధి అగర్వాల్ పూర్తిగా సద్వినియోగం చేసుకోవడం లో విఫలం అయింది. ఈ మధ్య కాలంలో ఎక్కువ సినిమాలు చేయకున్నా కూడా పవన్ కళ్యాణ్ హీరోగా క్రిష్ దర్శకత్వం లో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటిస్తున్న కారణంగా కెరీర్ పై చాలా ఆశలు పెట్టుకుంది. ఆ సినిమా విడుదల తర్వాత కచ్చితంగా నిధి అగర్వాల్ బిజీ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అన్నట్టుగా ఇండస్ట్రీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. సినిమాలతో బిజీగా లేకున్నా కూడా ఎప్పుడు కూడా వార్తల్లో ఉంటున్న నిధి అగర్వాల్ తాజా ఫోటో షూట్స్ తో అదరగొట్టింది. ఎల్లోరా శిల్పం ఇలాగే ఉంటుందా అన్నట్టు ఫోజ్ ఇవ్వడంతో పాటు థైస్ అందాలను ఎక్స్ పోజ్ చేసి, క్లీ వేజ్ షో చేసింది. ఈ రేంజ్ అందాల ఆరబోత మరియు ఆ స్టైల్, బాడీ లాంగ్వేజ్ అన్నింటికి కూడా ఆహా అనాల్సిందే.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.